RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com



**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.



చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 166 పేజీలు - 08 వెల - 02/- శుక్రవారం 09 మే 2025


# పేదల ఇల్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

- హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే
- చెరువులను కబ్జా చేసిన వారిని వదిలి పెట్టేది లేదు
- హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభంలో సీఎం రేవంత్






**అక్షర వేదం/హైదరాబాద్,మే8:** హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రమణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువు లను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపుని చ్చారు. చెరువులు కనుమరుగైతే మన మను గడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగ పడుతుందని తెలంగాణ

వివరాలు 2లో



- ఇది కొనసాగుతుందని ప్రకటించిన కేంద్రం
- అఖిలపక్ష భేటీలో వివరాలు వెల్లడించిన రాజ్‌నాథ్
- దేశ రక్షణలో రాజీపడబోమని వెల్లడి
- సంపూర్ణ మద్దతు ప్రకటించిన విపక్ష నేతలు

# ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

**అక్షర వేదం/న్యూఢిల్లీ, మే 08:** ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. గురువారం ఉదయం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్ విజయం, పర్యవసానాలను ఆయన వివరించారు. సిందూర్ అనేది కొనసాగుతున్న ఆపరేషన్ అని అన్నారు. భారత్ మరిన్ని దాడులు చేయాల్సిన అవసరం లేదని, కానీ పాక్ దళాలు దాడిచేస్తే తిరిగి ఎదురు దాడి చేస్తామని అన్నారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, ఎస్.జయశంకర్, జె.పి.నడ్డా, నిర్మలా సీతారామన్ ప్రభుత్వం తరపున హాజరవగా, కాంగ్రెస్ నుండి లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, టిఎంసి నుండి సందీప్ బందోపాధ్యాయ, డిఎంకె నుండి టి.ఆర్.బాలులు సమావేశానికి హాజరయ్యారు. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టేందుకు పాక్ యత్నించగా.. వీటిని భారత దళాలు దీటుగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. దేశభద్రతకు సంబంధించి ఎట్టి

వివరాలు 2లో

# మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

- వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు
- ఖమ్మంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన
- పాల్గొన్న నలుగురు మంత్రులు



**అక్షర వేదం/ఖమ్మం,మే8:** ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని,ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు- ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు- ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని

వివరాలు 2లో



## ఆపరేషన్ సిందూర్ అద్భుతం

- ఆర్మీకి మంత్రి ఉత్తమ్ అభినందనలు

**అక్షర వేదం/సూర్యాపేట,మే8:** జమ్మూకశ్మీర్‌లో ఇటీవల భారత పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రమూకలు దాడులకు భారీత్ ప్రతీకారం తీర్చుకోవడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమర్థించారు. మాజీ సైనికుడిగా భారత్ సైన్యానికి మంత్రి ఉత్తమ్ శుభాకాంక్షలు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భారత బలగాలపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆపరేషన్ సిందూర్‌పై స్పందించారు. భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ పాకిస్థాన్, ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడులు విజయవంతంగా పూర్తి

వివరాలు 2లో

# నగరంలో హై అలర్ట్...



**అక్షర వేదం/హైదరాబాద్,మే8:** ఈ నెల 10వ తేదీ నుంచి హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ప్రారంభ వేడుకలు నిర్వహించనున్న గచ్చిబౌలి స్టేడియంను ఆధీనం చేసుకున్న పోలీసులు అనువణువు తనిఖీలు నిర్వహిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకో వడంతో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. పోటీలో పాల్గొనే అందగత్తెలు రాష్ట్రం లోని పలు ప్రాంతాలను సందర్శించనుం డడంతో ఆయా ప్రాంతాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వీరు పర్యటించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని డిజిపి జితేందర్ ఇప్పటికే ఆదేశించిన విషయం తెలిసిందే. హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు ఇప్పటికే పలుమార్లు పోలీసు అధికారులతో సమావేశం నిర్వహిం చారు. పోటీల సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యల గురించి చర్చించి, ఆదేశాలు జారీ చేశారు. పోటీలో పాల్గొనేందుకు 120 దేశాలకు చెందిన అందెగత్తెలు ఇప్పటికే నగరానికి వచ్చారు. వారికి స్టార్ హెూటళ్లలో బస ఏర్పాటు చేశారు, హెూటళ్ల వద్ద, వారు ప్రయాణించే మార్గాల్లో పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు. ఎలాంటి సంఘటన జరిగినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని పోలీసులు భారీగా భద్రతను ఏర్పాటు చేశారు. సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ గజారావు భూపాల్ పోటీలకు భారీ భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీలకు

వివరాలు 2లో






## కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురం లేకుండా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్: హరీశ్‌రావు



**అక్షర వేదం/హైదరాబాద్,మే8:** నీటిపారుదల శాఖలో ఏఈ, జేటీవోలుగా ఎంపికైన అభ్యర్థుల పరిస్థితి దేవుడు వరమిచ్చినా.. పూజారి వరమివ్వని చందంగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఈ దుర్మార్గ కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురం లేకుండా చేస్తున్నదని మండిపడ్డారు. పెండ్లి పేరుచెప్పి పదో తరగతి ఫలితాలు వాయిదా వేయడం, పూటకో కారణం చెబుతూ నియామక పత్రాలు అందజేయకుండా తిప్పి పంపడం ఈ ముఖ్య మంత్రికి, ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రచార ఆర్భాటాలు పక్కనబెట్టి ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు వెంటనే నియామక పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు.'దేవుడు వరమిచ్చినా.. పూజారి వరమివ్వని చందంగా ఉంది ఇరిగేషన్ శాఖలో 224 ఏఈ, 199 జేటీవోలుగా ఎంపికైన అభ్యర్థుల పరిస్థితి. కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురాన్ని లేకుండా చేస్తున్నది దుర్మార్గ కాంగ్రెస్ ప్రభుత్వం. పది రోజుల్లో ఐదు సార్లు నియామక పత్రాల అందజేత కార్యక్రమాన్ని వాయిదా వేసి, వారి జీవితాలతో ఆడుకోవడం శోచనీయం. కొండంత సంతోషం తో హైదరాబాద్‌కు రావడం,

వివరాలు 2లో

# జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా..?

- ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇస్తారా
- పాక్ ఘాతుకాలపై మండిపడ్డ ఓవైసీ



**అక్షర వేదం/న్యూఢిల్లీ,మే8:** భారతదేశంపై జిహాద్ పేరిట హత్యలు చేయాలని పాకిస్తాన్ మద్దతుతో ఉన్న ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మరోసారి ఉగ్రవాదంపై ఘాటు వ్యాఖ్యలు చేసారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడికి బాధ్యత వహించిన లష్కరే తోయిబాకి అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ పై అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం నిర్వహిం చాలని అన్నారు. ఇకపోతే, భారత వైమానిక దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఎయిర్÷–టస్రైక్స్ నిర్వహించిన మరుసటి రోజు గురువారం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అన్ని పార్టీల సమావేశంలో

వివరాలు 2లో

# ఆపరేషన్ సిందూర్ అద్భుతం

(మొదటి పేజీ తరువాయి)

చేసిందని అన్నారు. భారత సైన్యం సమర్ధవంతంగా శత్రువుల మీద దాడి చేసి భారత సైన్య లక్ష్యాలను పూర్తి చేసి పాకిస్తాన్‌కి సరైన గుణపాఠం చెప్పిందని అన్నారు. గురువారంకోదాడ పట్టణంలో వెంకటేశ్వర మల్టీస్పెషాలిటీ- హాస్పిటల్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. పట్టణంలో మెరుగైన వైద్యం సేవలు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. కాగా.. ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవడంతో ర్యాలీ నిర్వహించాలని భారత సైన్యానికి సంఘీభావంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు.

# నగరంలో హైఅలర్ట్..

(మొదటి పేజీ తరువాయి)

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈనెల 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఈవెంట్ కొనసాగుతుందని అన్నారు. వివిధ దేశాల నుంచి వచ్చే అతిథులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ఇప్పటికే 80శాతానికి పైగా అతిథులు, పోటీదారులు హైదరాబాద్ చేరుకున్నారని తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారికి కేటాయించిన హెూటళ్ల వద్ద కూడా భారీగా భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అతిథులు స్టే చేసే పరిసరాలను రెడ్ జోన్, గ్రీన్ జోన్‌గా ప్రకటించామని, వాటికి అనుగుణంగా సెక్యూరిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. అను మతి లేకుండా ఎవరికి లోపలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో చాలా ప్రదేశాలను అతిథులు సందర్శి స్తారని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీల కోసం ఎలాంటి ట్రాఫిక్ డైవర్షన్‌లు ఉండవని అన్నారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిని తీసుకెళ్తామని చెప్పారు. సిఎం , గవర్నర్, మంత్రులు, వీవీఐపీ, వీఐపీలకు ప్రోటోకాల్ ఉంటుం దని తెలిపారు. ఇతర జిల్లాల నుంచి కూడా ఫోర్స్‌ను తెప్పించా మని అన్నారు. 31వ తేదీన మిస్ వరల్డ్ ఫైనల్ ఉండనుందని, దానికి అనుగుణంగా భద్రత చర్యలు తీసుకున్నామని తెలిపారు.

## కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురం లేకుండా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

నిరాశతో వెనుతిరిగి పోవడం విద్యార్థుల వంతు అవుతు న్నది. పెళ్ళి పేరు చెప్పి, పదో తరగతి ఫలితాలు వాయిదా వేయ డం, పూటకో కారణం చెబుతూ, నియామక పత్రాలు అంద జేయకుండా తిప్పి పంపడం ఈ ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి అలవాటుగా మారింది. రేవంత్ రెడ్డి, ఉత్తమ్ ప్రచార ఆర్భాటం పక్కన బెట్టి, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థు లకు వెంటనే నియమక పత్రాలు అందించాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్‌లో ప్రతిభ చాటి, ఏఈ, జేటీవోలుగా నియామక పత్రాలు అందుకోబోతున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు.’

# అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక

### - 109 దేశాల నుంచి కంటెస్టెన్‌ల రాక

**అక్షర వేదం/హైదరాబాద్,మే8:** ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ వేదికగా మారింది. 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్ ఈనెల 10 నుండి 31 వరకు జరగనుంది. ఇందులో భాగంగా ఇప్పటివరకు 109 దేశాల నుండి కంటెస్టెంట్స్ నగరానికి చేరుకున్నారు. అయితే, ఇతర దేశాల నుండి మరికొంతమంది పోటీదారులు ఇంకా వచ్చే అవకాశముంది. శుక్రవారం లోగా మొత్తం అభ్యర్థులు నగరానికి చేరుకోనున్నారు. ఇక భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నందిని గుప్తాతో పాటు- , అథెన్నా క్రాస్బీ (అమెరికా), ఎమ్మా మోరిసన్ (కెనడా), వాలేరియా కాన్యావో (వెనిజులా) వంటి ప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. అమెరికా, దక్షిణాఫ్రికా, వెనిజులా వంటి ప్రముఖ దేశాలతో పాటు- గ్వాడలూప్, గిబ్రాల్టర్, మార్టినిక్, క్యురాకావ్ వంటి చిన్న దేశాల నుంచి కూడా ప్రతినిధులు పాల్గొనడం విశేషం. విద్యార్థులు, డాక్టర్లు, న్యాయ వాదులు, సామాజిక వేత్తలు, కళాకారులు, ఉద్యమకారులుగా ఉన్న పోటీ-దారులు తమ దేశాల తరఫున ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. ఇక పోటీ-ల్లో పాల్గొనే పోటీ-దారులు దాదాపు నెల రోజులపాటు- తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక, సాంస్కృతిక, వైద్య, చేనేత, ఆవిష్కరణ కేంద్రాలను సందర్శించనున్నారు. గత ఏడాది ముంబయిలో మిస్ వరల్డ్ ఈవెంట్ జరగగా.. ఈ ఏడాది మే 31న హైదరాబాద్ లోని హై-టె-క్స్ వేదికగా గ్రాండ్ ఫినాలే జరగనుంది. మిస్ వరల్డ్ పోటీ-లను వరుసగా రెండేళ్ల పాటు- భారత్ లో నిర్వహించడం తొలిసారి. ఈ అరుదైన గౌరవం దేశానికి మాత్రమే కాదు.. ముఖ్యంగా తెలంగాణకు కూడా విశ్వవేదికపై విశిష్ట గుర్తింపునిస్తుంది.




# పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిం చారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు. నగరాభివృద్ధి కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టు-కున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళ్తుందని చెప్పారు. అసెస్ట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీ-ఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు- ద్వారా ల్యాండ్ గ్రేబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు హైడ్రా ఇలాగే ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మితోపాటు- పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టంచేశారు. మేం ఎల్లప్పుడూ సంయమనంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాం. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడాన్ని విశ్వసిస్తాం. దీనర్థం ఎవరైనా మా ఓపికను దుర్వినియోగం చేయవచ్చని కాదు. మా సహనాన్ని అవకాశంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే.. ఆపరేషన్ సిందూర్ మాదిరిగా తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను ఊహించని కచ్చితత్వంతో అమలు చేశాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌తోపాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాయని, ఇందులో అనేకమంది ఉగ్రవాదులు హతమయ్యారని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో సాయుధ బలగాలు ధైర్యసాహసాలు ప్రదర్శించాయని ప్రశంసించారు. సామాన్యులకు ఎటు-వంటి నష్టం వాటిల్లకుండా ఈ ఆపరేషన్ చేపట్టామని, అత్యాధునిక పరికరాలు, సుశిక్షితులైన సాయుధ దళాల పనితీరువల్లే ఇది సాధ్యమైందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్ననిర్ణయాన్ని అఖిలక్షం సమర్థించింది. సైన్యానికి బాసటగా ఉంటామని రాహుల్ తదితరులు ప్రకటించారు. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో, పాకిస్థాన్ ఆక్రమిత జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అప్పుడే ముగిసిపోలేదని కేంద్రం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదని, ఇంకా కొనసాగుతోందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అయితే భద్రతా కారణాల రీత్య ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను బయటపెట్టలేమని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సిందూర్‌పై పాకిస్థాన్ అసత్య ప్రచారం చేస్తోందని, ఆ ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని కిరణ్ రిజిజు చెప్పారు. కాగా పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా బుధవారం తెల్లవారుజామున భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో నిర్వహించిన ఈ సర్జికల్ టస్రైక్స్‌లో మొత్తం 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

# వీర జవానులకు 140 కోట్ల దేశ ప్రజల మద్దతు

**ఉగ్రవాదులు భారత్ వైపు చూస్తే నూకలు చెల్లినట్టే**

**హెచ్చరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**భారత సైన్యానికి సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న సీఎం**



**అక్షర వేదం/హైదరాబాద్,మే8:** భారత సార్వభౌమాధికారం వైపు కన్నెత్తి చూసినా అలాంటి వారికి ఈ భూమి మీద నూకలు చెల్లినట్టే అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉగ్రవాదులను హెచ్చరించారు. భారతీయ వీర జవానులకు 140 కోట్ల దేశ ప్రజల మద్దతు ఉందన్నారు. భారత వీర జవానులు తలుచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ ఉనికి లేకుండా చేయగలరని అన్నారు. భారతీయ సైన్యం ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్‌ను ఎవరూ ఆపలేరని, భారతదేశ రక్షణ కోసం మేమంతా ఒక్కటే అన్నారు. వీర జవానులు ఏ చర్య తీసుకున్నా అందుకు మద్దతుగా వారి వెంట నడవడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ముఖ్యమంత్రి ముందుండి ర్యాలీ నిర్వహించారు. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని పహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి చిత్రపటాలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వీర జవానులకు దేశం అండగా నిలబడుతుందని ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్‌కు గట్టిగా హెచ్చరించారు. భారత వీర జవానులకు దేశ ప్రజలందరూ అండగా ఉన్నామని, భారత దేశ సార్వభౌమాధికారం మీద ఎవరు దాడి చేసినా వారిని వదలిపెట్టబోమనే సందేశాన్ని ఈ తెలంగాణ గడ్డమీద నుంచి ఇవ్వడానికే ఈ ర్యాలీ నిర్వహించామని చెప్పారు. భారత వీర జవాన్లకు అండగా నిలబడి, వారికి ఒక స్ఫూర్తిని ఇవ్వ డానికి ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ దళాల ప్రతినిధులు, మాజీ ఆర్మీ అధికారులు, రాష్ట్ర పోలీసు అధికారులు, సచివాలయ ఉద్యో గులంతా వేలాదిగా ఈ సంఘీభావ ర్యాలీకి తరలివచ్చి మన సైనికు లకు అండగా నిలిచినందుకు అందరికీ అభినందనలు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులకు, పాకిస్తాన్ పాలకులతో పాటు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి ఈ దేశ సార్వభౌమాధికారంపై దాడి చేయాలనుకున్న ప్రతి ఒక్కరికీ ఈ ర్యాలీ ద్వారా హెచ్చరిస్తున్నాం అన్నారు. మా వైపు కన్నెత్తి చూసినా ఈ భూమి మీద మీకు నూకలు చెల్లినట్టే అన్నారు. ఈ భూమి మీద నివసించడానికి మీరు అర్హత కోల్పోయినట్టే అని అన్నారు. శాంతి ద్వారానే బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందాం అని, పాకిస్తాన్‌కు సైతం స్వతంత్రం వచ్చిందంటే అమరుడైన మహాత్మాగాంధీ శాంతియుత పోరాటం వల్లే అన్నారు. అమరుడైన మహాత్మాగాంధీ శాంతి సిద్ధాంతాన్ని పునికి పుచ్చుకున్న 140 కోట్ల భారతీయులు ప్రపంచంలో శాంతిని కోరుకుంటూ అభివృద్ధి పథం వైపు దేశాన్ని నడిపించాలని కోరు కుంటున్నారని అన్నారు. భారతదేశం ప్రపంచంలోనే ఒక గొప్ప దేశంగా, ఒక గొప్ప స్ఫూర్తినిచ్చే దేశంగా నిలబెట్టాలని కోరుకు ంటున్నారని పేర్కొన్నారు. మా శాంతిని, మా శాంతి ఆకాంక్షను, చేతగాని తనంగా ఎవరైనా భావిస్తే, మా భూ భాగంలో కాలుమోపి మా ఆడబిడ్డల నుదిటి సిందూరాన్ని తుడిచివేయాలని అనుకుంటే వారిని నేలమట్టం చేసే శక్తి మా వీర సైనికులకు ఉందన్నారు. వారికి 140 కోట్ల భారతీయులు అండంగా నిలబడుతారు. జై హింద్ అంటూ ముగించారు. ఈ ర్యాలీలో మంత్రివర్గ సహచ రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి , ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ కు చెందిన ప్రతినిధులు, మాజీ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

# మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపా యాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదా య నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మంలో రూ. 130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురై విద్య, వైద్య ఆరోగ్యశాఖ శాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలి వెయ్యి కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిన అన్నిటినీ క్లియర్ చేస్తున్నామన్నారు. విద్య వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేస్తుందన్నారు. అన్ని రకాల మౌలిక వసతులతో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయబోతు న్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మా అందరికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ. 130 కోట్లతో ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఆరోగ్యశాఖ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు- చేస్తున్నామన్నారు. 16 నెలల పాలనలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ- వైద్య సేవలు అందించేందుకు కృషి జరుగుతోందన్నారు. తర్వలోనే ఖమ్మంకు ఆర్గాన్ రిట్రీ-వర్ సెంటర్ ఏర్పాటు- చేస్తున్నామని, వరంగల్‌లో రూ. 39 కోట్లతో రీజీనల్ క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు- చేస్తామని తెలిపారు. అలాగే ఖమ్మంలో వ్యాస్కులర్ యాక్సెస్ సెంటర్‌ను ఏర్పాటు- చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరిక మేరకు నర్సింగ్ కళాశాల ఏర్పాటు- చేస్తున్నామని దామోదర రాజ నర్సింహ స్పష్టం చేశారు. మిడ్ వైఫరీ కోర్స్‌లు విద్యార్థులకు అందుబాటు-లో ఉంచబోతు న్నామని, పేద వారికి వైద్యం అందుబాటు-లో ఉండాలని మంత్రి దామోదర అభిప్రాయం వ్యక్తం చేశారు.

# జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

ఓవైసీ పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా నిర్వహించిన భారత సాయుధ దళాలకు, ప్రభుత్వానికి అభినందనలు తెలుపు తున్నానని అన్నారు. అలాగే టిఆర్ఎఫ్‌పై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రచారం ప్రారంభించాలని, అమెరికా కూడా దీన్ని విదేశీ ఉగ్రవాద సంస్థగా గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. ఫిబ్రవరిలో హాఫీజ్ అబ్దుర్ రౌఫ్ పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 'ఈ ఏడాది జిహాద్ చేయాలి' అని అన్నారని ఆయన గుర్తు చేసారు. 'జిహాద్' పేరిట భారతదేశంలో హత్యలు, భయోత్పాతం సృష్టించడమే వారి లక్ష్యమని, పాకిస్తాన్‌ను ఉగ్ర లిస్ట్ లో చేర్చాలని ఆయన కోరారు. అలాగేప్రభుత్వం కూడా ఉగ్రసంస్థను నిషేధించి పాకిస్తాన్‌పై ఆంక్షలు విధించాలని ఓవైసీ తెలిపారు. కశ్మీరీ ప్రజలను భారత్‌కు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని, పూంఛ్‌లో పౌరులు హత్యకు గురవడం, ఉరి ప్రాంతంలో ప్రజలు తమ ఇల్లు కోల్పోవడం తీవ్ర విషాదకరం అని తెలిపారు. అలాగే ఘటనలో బాధితులను ఉగ్రవాద ఘటనల బాధితులుగా గుర్తించి, వారికి తగిన పరిహారం అందించాలని అలాగే వారి ఇళ్లను తిరిగి నిర్మించాలని.. కేంద్ర ప్రభుత్వం అందుకు బాధ్యత తీసుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదు

**● బిఆర్ఎస్‌ను తిట్టడమేపనిగా పెట్టుకుంది ● మాజీమంత్రి ఎర్రబెల్లి దాయకర్ రావు**

**అక్షర వేదం/వరంగల్,మే8:** రాష్ట్రాన్ని సమర్థవంతంగా పరిపాలించడం చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వం దివాలా తీయిస్తున్నదని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఐనవోలు, వర్ధన్నపేట మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందనేవిధంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని చెప్పడం వల్ల అనేక పరిశ్రమలు, పెట్టు-బడిదారులు వెనకడుగు వేస్తున్నారని అన్నారు. దీనివల్ల రానున్న రోజుల్లో నిజంగానే తెలంగాణ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో పడిపోయే ప్రమాదం ఉందన్నారు. కొత్తగా రాష్ట్రం ఏర్పడిన కూడా పదేళ్లపాటు-గా కేసీఆర్ ముఖ్యమంత్రిగా సమర్ధవంతగా పనిచేయడం జరిగిందన్నారు. అనేక పరిశ్రమలు తెలంగాణకు వచ్చి పారిశ్రామిక ప్రగతి సాధించిందన్నారు. కానీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత క్రమంగా రాష్ట్రం అనేక ఇబ్బందుల్లో పడిపోతున్నదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహా మంత్రులు కేవలం దోచుకోవడం, దాచుకోవడంతోనే సరిపుచ్చుకుంటు-న్నారని అన్నారు. రాష్ట్రంలో తిరిగి మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందన్నారు. అలాగే ఉగ్రవాదంపై భారత సైన్యం చేస్తున్న యుద్ధానికి మద్దతుగా బీఆర్ఎస్ చేపట్టిన ర్యాలీలో మాజీ మంత్రి దయాకర్‌రావు జాతీయ జెండా పట్టు-కొని పాల్గొన్నారు.



## జీడీఏఐ, ఎస్ఈపీసీ మధ్య భాగస్వామ్య ఒప్పందం

హైదరాబాద్, మే 08 (అక్షర వేదం) : దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న గేమింగ్, ఈ-స్పోర్ట్స్ రంగంలో సహకారం, ఆవిష్కరణలు వృద్ధిని ప్రోత్సహించే దిశలో భాగంగా ఇటీవల జరిగిన వేవ్స్ సమ్మిట్-25లో భారత గేమ్ డెవలపర్స్ అసోసియేషన్(జీడీఏఐ), కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన సర్వీసెస్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్(ఎస్ఈపీసీ) మధ్య వ్యూహాత్మక ఒప్పందం(ఎంఓయూ) కుదిరినట్లు ఎస్ఇపీసీ డైరెక్టర్ జనరల్ డా.అభయ్ కుమార్ సిన్హా, చైర్‌పర్సన్ శ్రీధర్ ముప్పిడి ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ ఇందులో భాగంగా భారతదేశ యువతను, పరిశ్రమను సిద్ధం చేయడంలో భాగంగా నైపుణ్య అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. గేమింగ్, ఈ-స్పోర్ట్స్, ఇతర టెక్నాలజీల సహకారంతో ఈ రంగంలో దేశ సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు తాము నిబద్ధతతో ఉన్నట్లు ప్రకటించారు.

## వేడుకల్లో పాల్గొన్న దాసరి అజయ్ కుమార్ యాదవ్



హైదరాబాద్, మే 08 (అక్షర వేదం) : చింతకుంట శ్రీనివాస్ యాదవ్-లావణ్య వివాహ వార్షికోత్సవ వేడుకల్లో బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు మహేష్ యాదవ్, మహబూబ్ నగర్ జిల్లా బీసీ జన చైతన్య వేదిక అధ్యక్షులు గోపాల్ యాదవ్ పాల్గొన్నారు. గురువారం నక్కలపల్లి గ్రామానికి వచ్చి చింతకుంట శ్రీనివాస్ యాదవ్ దంపతులను ఘనంగా సన్మానించారు. వారిరువుకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతులు వాణిజ్య పంటల సాగు పై దృష్టి సారించాలి: అదనపు కలెక్టర్



అక్షర వేదం/జోగులాంబ గద్వాల్ ప్రతినిధి: గద్వాల జిల్లా గట్టు మండలంలోని ఆరగిద్ద శివారులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఉపాధి హామీ పనులను మొక్కుబడిగా కాకుండా నిర్ణీత కొలతల్లో చేస్తే ఆశించిన స్థాయిలో కూలీ డబ్బులు అందుతాయని స్పష్టం చేశారు.రైతులు ఒకరికి చేయి చాచే విధంగా కాకుండా చేతితో ఒకరికి ఇచ్చే విధంగా రైతులు, రైతు కూలీలు ఆర్థికంగా ఎదగాలని ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నరసింగరావు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు చిత్రపటానికి నివాళు లర్పించిన జిల్లెల చిన్నారెడ్డి

అక్షర వేదం/వనపర్తి:పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంకుల రాములు మరణ వార్త గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పెంకుల రాములు చిత్రపటానికి నివాళులర్పించారు. పెంకుల రాములు మరణించిన సమయంలో జపాన్ పర్యటనలో ఉండటం వలన రాలేకపోయానని తెలిపారు.పెంకుల రాములు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ,వార్డ్ మెంబర్ గా కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. రాములు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాములు కుటుంబానికి ఎల్లవేళలా అండగా నిలబడుతుందని ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారుకార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్యం, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, సీనియర్ నాయకులు మార్చ రవి కుమార్ , నరేందర్ గౌడ్ , కృష్ణయ్య గౌడ్, రామచంద్రి తదితరులు పాల్గొన్నారు.



## భారత దేశానికి ప్రపంచ దేశాలు

# మద్దతు ఇవ్వాలి

- ఆపరేషన్ 'సిందూర్' విజయం ప్రతి భారత పౌరుడి విశ్వాసం
- భారత దేశ త్రివిధ దళాల సైన్యాల ధైర్య సాహసాలకు వందనం
- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్
- సాయుధ దళాలకు సంఘీభావంగా ఆమ్ ఆద్మీ పార్టీ ప్రదర్శన




హైదరాబాద్, మే 08 (అక్షర వేదం) : పాకిస్తాన్ భూభాగంలో బహుళ ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసిన భారత త్రివిధ దళాల ధైర్యానికి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ వందనలు చెప్పారు. దళాల ధైర్యం ప్రతి భారత పౌరుడి విశ్వాసం ఆపరేషన్ 'సిందూర్' విజయం అని అన్నారు. ట్యాంక్ బండ్ అంబెద్కర్ విగ్రహం వద్ద గురువారం ఆమ్ ఆద్మీ పార్టీ భారత సాయుధ దళాలకు సంఘీభావంగా ప్రదర్శన నిర్వహించింది. ఉగ్రవాదం నిర్మూలించాలి, పాకిస్థాన్ నశించాలి, భారత్ మాతాకీ జై అంటూ ఆప్ శ్రేణులు పెద్దఎత్తున నినాదాలు చేసారు. ఈ సందర్బంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ పాకిస్తాన్‌లో పనిచేస్తున్న ఉగ్రవాద కర్మాగారాలను అంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చేర్యలకు ఆప్ పూర్తి మద్దతు తెలుపుతుందని తెలిపారు. భారత దేశంలో ఉగ్రవాద దాడులను అమలు చేయడంలో పాల్గొన్న జైష్-ఎ-మొహమ్మద్ మరియు లష్కరే-ఎ-తోయిబా అగ్ర నాయకులను నిర్మూలించే ఉద్దేశ్యంతో ఆపరేషన్ 'సిందూర్' పేరుతో భారత దళాలు లక్ష్యాలను చేరుకోవడం గొప్ప విజయమన్నారు. అత్యంత ముఖ్యమైన జాతీయ భద్రతపై ఎటువంటి రాజీ పడొద్దని, కేంద్ర ప్రభుత్వంతో రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ నిలబడాలని విజ్ఞప్తి అయన విజ్ఞప్తి చేసారు. భారత సైన్యం ఆపరేషన్ 'సిందూర్'ను ప్రారంభించడం వల్ల పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం జరిగిందన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి ప్రయత్నిస్తున్న భారతదేశానికి ప్రపంచ దేశాలు మద్దతు ఇవ్వాలని, ఉగ్రవాద స్థావరాలను మరియు ఉగ్రవాదులను నాశనం చేయడానికి అన్ని దేశాలు భారత దేశంతో చేతులు కలపి ప్రపంచంలో శాంతియుత వాతావరణం సృష్టించడానికి బలంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు. ఆప్ నేతలు జావీద్ షరీఫ్, డా.లక్ష్య నాయుడు, సుధారాణి, అజీజ్ బేగ్, షాబాజ్, సిద్ధార్థ్, ఎస్.ఎన్.రెడ్డి, రమ్య గౌడ్, విశాలి, లియాఖత్ ఖాన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త గ్రామ పంచాయతీలకు ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలి



అక్షర వేదం/జోగులాంబ గద్వాల్ ప్రతినిధి: జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో 13 మండలాలు ఉన్నాయి అందులో కొత్త గ్రామపంచాయతీలో అప్పుడు ప్రభుత్వం లో ఏర్పడ్డాయి చాలా గ్రామపంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు సీనియర్ మేటుగా పనిచేస్తున్నారు సీరియల్ మీటుకి అసలు జీతం లేదు అలాగే గత ఐదు సంవత్సరాల నుండి సీనియర్ మేటుగా పనిచేస్తున్నారు కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక ఫీల్ అసిస్టెంట్లను నియమించాలని చాలా రోజుల క్రితం ప్రభుత్వాన్ని కోరడం జరిగింది కానీ ఏమాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదు ఫీల్డ్ అసిస్టెంట్లు లేక గ్రామపంచాయతీలో పనులు జరగడం లేదు ఫీల్డ్ అసిస్టెంట్ ఉంటేనే గ్రామంలో ప్రతి పని ప్రభుత్వం పరంగా అన్ని పనులు ఫీల్డ్ అసిస్టెంట్లు చూసుకుంటారు సీనియర్ మేటు ఏమాత్రం అధికారులను అడిగి చేయలేకపోతున్నారు ఫీల్డ్ అసిస్టెంట్ లేక పంచాయతీ సెక్రెటరీ మరియు టెక్నికల్ అసిస్టెంట్లు గ్రామంలో చాలా ఇబ్బంది పడుతున్నారు అదికాక గ్రామాల్లో పొలిటికల్ గా లీడర్లు ఇబ్బంది పెడుతున్నారు అందువల్ల ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పలుమార్లు వినతి పత్రాలు మరియు నిరసనలు చేయడం జరిగింది ప్రభుత్వం ఏం మాత్రం పట్టించుకోవడం లేదు ఫీల్డ్ అసిస్టెంట్ ఉంటేనే గ్రామంలో ప్రతి పని ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పని కల్పించడం జరుగుతుంది. వాళ్లు లేని పక్షంలో చానా గ్రామంలో ఉపాధి హామీ పనులు జరగడం లేదు ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నచోట పక్క గ్రామం కూడా వాళ్లే చూసుకోవాలని చెబుతున్నారు కానీ వాళ్లకి ఒక గ్రామ పంచాయతీ చేయడానికి టైం సరిపోదు మరియు పక్క గ్రామం వచ్చి చేయాలంటే ఇబ్బంది పడుతున్నారు అయినా కూడా మెట్లు పని గత ఐదు సంవత్సరాలు నుండి చేస్తున్నారు ఒక్క రూపాయి జీతం లేక అలాగే చేస్తున్నారు దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రప్రభుత్వం తొందరగా సీనియర్ మెట్లు ఉన్నచోట ఫీల్ అసిస్టెంట్ నియమించాలని రాష్ట్ర మంత్రివర్యులు పంచాయతీరాజ్ శాఖ సీతక్క ను జోగులాంబ గద్వాల జిల్లా తరపున కోరడం జరుగుతుంది తొందరగా ఫీల్ అసిస్టెంట్ లేని చోట నియమించాలని జిల్లా కలెక్టర్ మంత్రి దృష్టికి అలాగే సీఎం చూస్తే కి తీసుకువెళ్లాలని సీనియర్ మీట్ యూనియన్ మరియు జిల్లా అధ్యక్షులు యు నరసింహ కోరడం జరుగుతుంది

## రాజప్రసాదం పునరుద్ధరణపై ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ

అక్షర వేదం/వనపర్తి: ఎమ్మెల్యే సూచన మేరకు రాజ ప్రసాదాన్ని సందర్శించి పరిశీలించిన ఆర్కిటెక్ సరయు మోరేవనపర్తి జిల్లా ప్రాశస్తాన్ని చాటిచెప్పే రాజప్రసాదా రాజా బంగ్లా పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణకు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారుఈ మేరకు గురువారం ముంబై కి చెందిన ఆర్కిటెక్ సరయు మోరే వనపర్తి రాజప్రసాదాన్ని సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా వనపర్తి పట్టణానికి వచ్చిన ఆర్కిటెక్ సరయు మోరే కి వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య పుష్పగుచ్ఛం శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారుఅనంతరం వారు రాజప్రసాదాన్ని సందర్శించి పరిశీలించారుచరిత్రకు ఆనవాళ్లుగా ఉండే ఇలాంటి కట్టడాలను కాపాడుకోవడం ఎంతో అవసరం అని ఈ రాజప్రసాదా పునరుద్ధరణకు కావలసిన పూర్తిస్థాయి నమూనాను త్వరలోనే తయారుచేసి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమర్పించనున్నట్లు ఆమె పేర్కొన్నారు కార్యక్రమంలో బొంబాయి మన్యంకొండ, చుక్క రాజు,వసీం, ఫాషా, రఘు యాదవ్, యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా ఆర్టీసీ మంత్రి జన్మదిన వేడుకలు



అక్షర వేదం/మంథని:మే 8: తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ,బిసి సంక్షేమ శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను మంథనిలో గురువారం రోజున ఘనంగా నిర్వహించారు.మంథని బస్టాండ్ లో కేక్ కట్ చేసి మంత్రి పొన్నం ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ స్థాయి నుంచి ఎదిగి అనేక పదవులు అలంకరించి రాష్ట్ర,జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని అన్నారు.తెలంగాణ బిల్లు ఏర్పాటు సందర్భంగా పార్లమెంటులో ముందు వరసలో ఉన్నారని అన్నారు. పదవులకు వన్నె తెచ్చిన పొన్నం ప్రభాకర్ గౌడ్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తాటి సమ్మయ్య గౌడ్,గౌడ సంఘం నాయకులు పొన్నం చంద్రయ్య గౌడ్, పొన్నం మోహన్ గౌడ్,కమ్మగొని రవి గౌడ్,ఆటో యూనియన్ సభ్యులు బొలిశెట్టి సతీష్,బండారి నవీన్ నాయి బ్రాహ్మణ నాయకులు మంథని రామచంద్రం,సూరి,మంథని ప్రదీప్ ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠ శాలలో స్టేజి గద్దెకు భూమిపూజ చేసిన పూర్వ విద్యార్థులు



అక్షర వేదం/కోరుట్ల మే 8: 1999-2000 పదవ తరగతి పూర్వ విద్యార్థుల రజతోత్సవ (25 సంవత్స రాలు)పూర్వ విద్యార్థుల ఆత్మీయ స మ్మేళనాన్ని మంగళవారం మండల కేంద్రంలోని కే ఏం ఆర్ గార్డెన్లో కేక్ కట్ చేసి రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి జెడ్పీ హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సౌకర్యా ర్థం స్టేజి గద్దె నిర్మాణం చేయాలని1999 -2000 బ్యాచ్ విద్యా ర్థులందరు నిర్ణ యం తీసుకుని వెంటనే ప్రభుత్వ పాఠ శాలలో పూర్వ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కొబ్బరికాయ కొట్టి స్టేజి గద్దె నిర్మా ణానికి భూమి పూజచేశారు. తాము చదువుకున్న పాఠశాల అభివృ ద్ధికి ముందుకు వచ్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. అనంతరం పూర్వ విద్యార్థుల సమ్మే ళనంలో పాత జ్ఞాపకాలు నెమరువే సుకున్న విద్యార్థులు ఉపాధ్యాయులు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు వు దగిరి రాజం,జంగం గంగ నర్సయ్య సుం చుల నర్సయ్య,చెర్ల విజయ్ రాజ్, శ్రీ పెరంబుదూరి శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహబూబునగర్ ఉమ్మడి జిల్లాలో పోలీసుల అలర్ట్

- ముందు జాగ్రత్త చర్యలు ముమ్మరం



అక్షర వేదం/జోగులంబ గద్వాల్ ప్రతినిధి: దేశ సరిహద్దుల్లో ఏర్పడ్డ ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్. వనపర్తి. మహబూబ్ నగర్. గద్వాల. నారాయణపేట జిల్లాలలో ఆయా జిల్లాల ఎస్పీలు అలర్ట్ గా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడం లో నిమగ్నమయ్యారు. మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ జానకి. వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్. గద్వాల ఎస్పీ శ్రీనివాసరావు తో పాటు నారాయణపేట జిల్లా ఎస్పీ కూడా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు 24 గంటలు పోలీసులు విధుల్లో బాధ్యతలు చేపడుతున్నారని సెలవులో ఉన్న పోలీసులు కూడా విధుల్లో చేరి శాంతి భద్రతలను నిమగ్నమైనట్లు ఆయా జిల్లా ఎస్పీలు పేర్కొన్నారు. ఎవరు కూడా అనుచిత వ్యాఖ్యలు చేయడం సోషల్ మీడియాలో తప్పుడు కథనాలను ప్రచారాలు చేయడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సోషల్ మీడియాను జాగ్రత్తగా ఉపయోగించాలని ఈ సందర్భంగా సూచించారు. దేశ భద్రతకు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించిన చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు చేయడం వాటిపై పోలీసులు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని చట్టానికి లోబడి ప్రతి ఒక్కరు వ్యవహరించాలని చట్టాన్ని అతిక్రమిస్తే చట్టం తన పని తాను చేస్తుందని ఈ విషయం ప్రతి ఒక్కరు గమనించాలని కూడా పేర్కొన్నారు. అంతేకాక ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గుర్తింపు లేకుండా ఎలాంటి ఆధార కార్డు లేకుండా కొత్త వ్యక్తులకు లాడ్జింగ్ లలో ఇతర ప్రదేశాలలో కిరాయి ఇండ్లు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని సూచించారు అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని వీటితోపాటు డ్రగ్స్ మాదకద్రవేయులు అక్రమ రవాణా నిరోధించడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఎవరు భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేకున్నప్పటికీ తగిన జాగ్రత్తలు తీసుకుంటూ కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టి పోలీసులకు చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశ భవిష్యత్తు ప్రతి ఒక్కరి చేతుల్లో ఉంటుందని అన్నారు.

## ఏఆర్ కానిస్టేబుల్ భౌతిక కాయాన్ని బాసు హనుమంతు నాయుడు



అక్షర వేదం/జోగులమ్మ గద్వాల్ ప్రతినిధి: వడేపల్లి మండలం తనగల గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ రామానాయుడు నిన్న రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స పొందుతూ ఉదయం మృతి చెందాడు.వెంటనే విషయం తెలుసుకొని గద్వాల పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు మార్చరిలో ఆయన భౌతిక కాయానికి సందర్శించి,కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట,మాజీ సర్పంచ్ లు ఉరుకుందు,పరశురాముడు,నూర్ పాషా,డి.శేఖర్ నాయుడు,ముని మౌర్య,నరసింహులు,తిమ్మప్ప,శ్రీనివాసులు,అంజి మరియు తదితరులు ఉన్నారు.

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్ ప్రతినిధి:** గద్వాల లో లైసెన్సు సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండి కనీసం అరవై శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు.ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ సివిల్ డిప్లమా సివిల్, బీటెక్ సివిల్ లేదా ఇతర సమానమైన విద్యా అర్హత కలిగి ఉండాలి.శిక్షణ ఫీజు ఓసి అభ్యర్థులకు రూ. 10,000/- లు, బీసీ అభ్యర్థులకు రూ. 5,000/- లు, ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులకు రూ. 2,500/- చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో మొత్తం 50 పనిదినాలలో తెలంగాణ అకాడమీ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9849081489: 732634404: 9441947339 లకు సంప్రదించాలని సూచించారు.

# ధాన్యం కొనుగోళ్లలో సర్కారు విఫలం...



**అక్షర వేదం/జోగులంబ గద్వాల్ ప్రతినిధి:** సీఎం రేవంత్‌రెడ్డికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ అన్నదాతలపై లేదు.తక్షణమే ధాన్యం కొనుగోలు చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేస్తాం.ధాన్యం కొనుగోలు కేంద్రంలో డంపింగ్ చేసిన వడ్లను పరిశీలించిన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం అల్లపాడు గ్రామంలోని ఐకేపీ కేంద్రంలో డంపింగ్ చేసిన వరి ధాన్యాన్ని పార్టీ నాయకులతో కలిసి బాసు హనుమంతు నాయుడు గారు పరిశీలించారు.కొనుగోలు కేంద్రంలో రైతులకు కల్పించిన సౌకర్యాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.నేడు రాష్ట్రంలో రైతుల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు ఉందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనేదికులేక రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. హైదరాబాద్‌లో కూర్చొని అందాల పోటీలపై రేవంత్‌రెడ్డి సమీక్షలు చేస్తున్నాడని, అన్నదాతల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అప్పులు పుట్టడం లేదని మాట్లాడటం అంటే సీఎంగా ఫెయిల్ అయ్యారనే అర్థమన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం గన్నీ బ్యాగులు ఇచ్చే పరిస్థితిలో లేదన్నారు.రేవంత్‌రెడ్డి చిల్లర మాటలు తగ్గించి ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించి సమస్యలు పరిష్కరించాలన్నారు. బీఆర్ఎస్ పదేండ్లలో కరోనా వచ్చినా, నోట్ల రద్దు అయినా ఏరోజు కూడా రైతులకు రైతుబంధు ఆపలేదన్నారు. ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిందన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు ధాన్యం కొనుగోలులో ఎన్నడూ ఇంత ఆలస్యం జరగలేదని, కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం రైతుల నుంచి తరుగు పేరుతో 5కేజీల ధాన్యం కట్ చేస్తుందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో చక్రధర్ రావు,డి.శేఖర్ నాయుడు,నూర్ పాషా,వెంకటేష్ నాయుడు, వెంకటేశ్వర్ రెడ్డి,కృష్ణ రెడ్డి,ముని మౌర్య,నక్కరవి,నరసింహులు, ఆంజనేయులు, రాజు,శ్రీనివాసులు,తిమ్మప్ప,నల్ల గట్టు రాముడు,కామేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు

# మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడం



**అక్షర వేదం/జోగులంబ గద్వాల్ ప్రతినిధి:** జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో మత్తు పదార్థం వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడంతో పాటు వాటికి ఆకర్షితులు అయిన యువతను తిరిగి యధాస్థితికి తీసుకవచ్చేందుకు బ్రహ్మ కుమారీస్ ఈశ్వరియా విశ్వ విద్యాలయం వారు చేస్తున్నా కృషి అభినందనీయం అని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ అన్నారు.మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా జిల్లా లోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో యువతకు అవగాహన కల్పించేందుకు బ్రహ్మ కుమారీస్ ఈశ్వరియా విశ్వ విద్యాలయం వారు ఏర్పాటు చేసిన వ్యసనముక్త భారత్ అభియాన్ ర్యాలీని జిల్లా ఎస్పీ జిల్లా కేంద్రం లోని బ్రహ్మ కుమారీస్ కేంద్రం వద్ద జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలనీ, వాటికి అలవాటు పడి తమ విలువైన బంగారు భవిషత్తు ను వినాశనం చేసుకోవద్దని అన్నారు . యువత ఎల్లప్పుడూ తమ భవిష్యత్ లక్ష్యాల పై దృష్టి పెట్టీ మంచి భవిష్యత్ ను నిర్మించుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల వినియోగం కు వ్యతిరేకంగా ప్రచారం చెయ్యడం తో పాటు చెడు వ్యసనాలకు గురైన వారు తిరిగి యధాస్థితికి తీసుక వచ్చేందుకు బ్రహ్మ కుమారీస్ ఈశ్వరియా విశ్వ విద్యాలయం వారు జిల్లాలో ఊరూరా చేపడుతున్నా అవగాహన కార్యక్రమం ఎంతో అభినందనీయం ఆని, ఇలాంటి కార్యక్రమాలకు పోలీస్ ఎల్లప్పుడూ సపోర్ట్ గా ఉంటుందని అన్నారు. యువత బంగారు భవిష్యత్ ను వినాశనం వైపు తీసుకెళ్తున్న మత్తు పదార్థాలను అరికట్టేందుకు తెలంగాణ పోలీస్ టి ఎన్ బి ఏ కూడా అనేక చర్యలు తీసుకుంటుందని, జిల్లా లో పోలీసు యంత్రాంగం రోజు ఏదో ఒక చోట మత్తు పదార్థాల దుష్పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు, మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, జిల్లా లో ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల రవాణా, వినియోగం గురించి సమాచారం తెలిస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలని అన్నారు.మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రత్యేక వాహనం పై కుంభకర్ణుడి బొమ్మల రూపంలో ప్రదర్శన ద్వారా చూపిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం అందరినీ ఆకర్షిస్తుందని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో డి. ఎస్పీ వై మొగిలయ్య ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ్య విశ్వ త విద్యాలయం రాజయోగి మంజుల గద్వాల్ సిఐ టంగుటూరు శ్రీను, రూరల్ ఎస్సై శ్రీకాంత్ పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్లు ప్రతి ఒక్క నిరుపేదలకు అందాలి

**అక్షర వేదం/జోగులంబ గద్వాల్ ప్రతినిధి:** జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోసిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు జమ్మిచేడ్ కార్తీక్ ఇండ్ల కేటాయింపులో అధికార పార్టీ నాయకుల జోక్యాన్ని నివారించాలి మే 10 నుండి 16 వరకు మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు ఉంటాయి ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ ను డెమోక్రసీ పార్టీ నాయకులు మాట్లాడుతూ.పదేళ్ల టిఆర్ఎస్ పాలన అవినీతి అక్రమాలతో సాగిందని తాము అధికారములోకి వస్తే పారదర్శకమైన ప్రజాపాలన అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చింది అని అన్నారు.అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి గత ప్రభుత్వాలను తలదన్నే విధంగా ఏకపక్షంగా వ్యవహరిస్తుందని ఆయన్న అన్నారు.పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మాట చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ సొంత పథకాన్నింగా మార్చేసింది అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను వేసి ఎలాంటి ప్రమాణాలు పద్ధతులను పాటించకుండా ఇష్ట రాజ్యాంగ ఇండ్ల కేటాయింపులు చేస్తున్నారని అన్నారు.గుట్టు చప్పుడు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తో పేర్లు రాసుకొని ఎమ్మెల్యే ఇన్చార్జి మంత్రుల సిఫారసులతో లిస్టు ఫైనల్ చేసుకున్నారు ఇప్పటికే నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున విడుదల అయిందని రెండవ మూడవ దశల లిస్టులో కూడా ఫైనల్ అవుతుందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించడం బాధాకరమని అన్నారు.డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యేల ద్వారా కేటాయింపులు చేయడంపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యతిరేక రావటం కోర్టు కూడా జోక్యం చేసుకోవడంతో వెనకకు తగ్గి లాటరీల పద్ధతిలో ఎంపిక చేసే విధానం తీసుకొచ్చి ఉంది అని అన్నారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఆ పద్ధతిని కూడా పాటించకుండా ఇష్టానుసారంగా ఏకపక్షంగా ఇంద్రమ్మ ఇళ్లను కేటాయింపులకు పాల్పడుతుందని జమ్మిచెడు కార్తీక్ అన్నారు.గద్వాల నియోజకవర్గంలో కూడా అవకాశం ఇవ్వకుండా మంత్రి ఆమోదంతో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలని నిబంధన పెట్టింది అని అన్నారు.పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలని జరగని పక్షంలోసిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో.. పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య పిడిఎస్యు హరీష్ గంజిపేట కోళ్ల అంజి, సుధాకర్, ఏటీఎం రాజు, బాలు, గౌతమ్ ,పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# పేదప్రజల సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల టౌన్ వివిధ వార్డ్ లకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.బేబీ ఆఫ్ సులేఖే /బాలాజీ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.బేబీ ఆఫ్ సులేఖే / బాలాజీ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.వెంకట్రాములు /రాజేష్ కుమార్ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.ఫణి కుమార్ /శ్రీనివాస్ ఆచార్య కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.మహమ్మద్ రఫీ /మాస్ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.బేబీ ఆఫ్ శిరీష్ /అబ్దుల్ జలీల్ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.గుంద్రటి స్ఫూర్తి / అనిల్ కుమార్ కు (చికిత్స) నిమిత్తం 58000 రూపాయల చెక్కును.అబ్దుల్ రషీద్ /అజీమ్ కు (చికిత్స) నిమిత్తం 56000 రూపాయల చెక్కును.టీ . భీమేశ్వర/టి . తిమ్మప్ప కు (చికిత్స) నిమిత్తం 51000 రూపాయల చెక్కును.టీ . వేంకటన్న /టి . నర్సన్న కు (చికిత్స) నిమిత్తం 51000 రూపాయల చెక్కును.బి . అశ్విని /వాసుదేవ్ కు (చికిత్స) నిమిత్తం 48000 రూపాయల చెక్కును.బోయ మహేష్ / బోయ శంకరన్న కు (చికిత్స) నిమిత్తం 44000 రూపాయల చెక్కును.ఊర్మిళ / టి . నరేష్ కు (చికిత్స) నిమిత్తం 44000 రూపాయల చెక్కును.ప్రవీణ్ /మాలిక నవీద్ కు (చికిత్స) నిమిత్తం 40000 రూపాయల చెక్కును.మండ్ల రమాదేవి /మండ్ల సాయి బాబా (చికిత్స) నిమిత్తం 34000 రూపాయల చెక్కును.సి. జగన్నాథ రెడ్డి /సి. లక్ష్మీ రెడ్డి (చికిత్స) నిమిత్తం 20000 రూపాయల చెక్కును.లేట్ లక్ష్మన్న / జయమ్మ (చికిత్స) నిమిత్తం 20000 రూపాయల చెక్కును.బోరివేలి మాసూన్ బీ/ లేబుల్ (చికిత్స) నిమిత్తం 20000 రూపాయల చెక్కును.షేక్ హమీద్ బేగం /మహమ్మద్ గౌస్ (చికిత్స) నిమిత్తం 19000 రూపాయల చెక్కును.హనుమంతు /రామన్న (చికిత్స) నిమిత్తం 15000 రూపాయల చెక్కును.శారద జంగయ్య (చికిత్స) నిమిత్తం 15000 రూపాయల చెక్కును. భాగ్యమ్మ /బీసన్న (చికిత్స) నిమిత్తం 14500 రూపాయల చెక్కును.ఉమ మహేశ్వరి/మంజునాథ్ (చికిత్స) నిమిత్తం 12000 రూపాయల చెక్కును.ప్రవీణ్ /బస్వరాజు (చికిత్స) నిమిత్తం 12000 రూపాయల చెక్కును.మహబూబ్ అహ్మద్/ ఖాసిం (చికిత్స) నిమిత్తం 9500 రూపాయల చెక్కును.వెంకట్రాములు /సవారన్న (చికిత్స) నిమిత్తం 9000 రూపాయల చెక్కును.ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,మాజీ , జిల్లా సీనియర్ నేత రమేష్ నాయుడు,మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ మురళి ,నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి,ఆశీర్వదించిన జిల్లెల చిన్నారెడ్డి



**అక్షర వేదం/వనపర్తి :** సాకల్ పల్లి గ్రామానికి చెందిన తిరుపతయ్య కూతురు వివాహం గోపాల్ పేట్ పద్మావతి ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. వివాహానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి పిల్లాపాపలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో బంధుమిత్రులు పాల్గొన్నారు.

# పలు వివాహాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**అక్షర వేదం/వనపర్తి:**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.కొత్తకోట మండల కేంద్రంలోని బి పి ఆర్ గార్డెన్ లో నిర్వహించిన వెల్టూరు గ్రామానికి చెందిన మూలమల్ల బీరన్న కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వనపర్తి పట్టణంలోని కళ్యాణ సాయి గార్డెన్స్ లో నిర్వహించిన రాజేష్ కుమారుడు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వద్దకు వెళ్లను ఆశీర్వదించారు.వనపర్తి పట్టణం ఆర్ జి గార్డెన్స్ లో నిర్వహించిన నాకన్నా యాదవ్ కుమారుడు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు.వనపర్తి పట్టణంలోని శ్రీనివాస పద్మావతి గార్డెన్స్ లో నిర్వహించిన ఏర్పుల బాలస్వామి యాదవ్ కుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ జడ్పీటీసీ వెంకటయ్య యాదవ్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవమ్మ చిత్రపటానికి నివాళు లర్పించిన జిల్లెల చిన్నారెడ్డి



**అక్షర వేదం/వనపర్తి:**పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామ మాజీ ఉప సర్పంచ్ శివరాజ్ తల్లి మహాదేవమ్మ మరణించిన విషయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఇంటి పెద్ద ను కోల్పోయిన బాధ నుంచి కోలుకొని ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు మద్దిగట్ల మాజీ సర్పంచ్ చెన్నకేశవులు,పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, పెద్దమందడి మండల్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు వెంకటేష్ సాగర్ ,సీనియర్ నాయకులు కాస్మల్లి, కేశవులు , రమేష్ ,పెద్ద వెంకటన్న, మన్యం, అంజి తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న బాల్య మిత్రులు

**అక్షర వేదం/పలిమెల : మే 08 :** మండలం పంకేన గగ్రామంలో పేద కుటుంబానికి చెందిన పాగే మధుకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. అతనికి భార్య ఒక నెల పాప, ఉంది మిత్రుని మరణ వార్త సమాచారాన్ని తెలుసుకున్న 2012 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన కొంతమంది స్నేహితులు వారి గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. తమ స్నేహితుని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధలో ఉన్న కుటుంబాన్ని ఓదారుస్తూ వారికి ఆర్థిక సహాయాన్ని చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. స్నేహితులు రత్నం లక్ష్మణ్, సాగర్, రజనీకాంత్, చంద్రశేఖర్, రాజేష్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.



# నీటిపారుదల రంగం పటిష్టతపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి



**అక్షర వేదం/వనపర్తి:** 1323 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు గొల్లపల్లి రిజర్వాయర్, బుద్ధారం ఆన్లైన్ రిజర్వాయర్ల ఏర్పాటు, చెరువులు, చెక్ డ్యాములు, కెనాల్లా మరమ్మత్తుల పై దృష్టి సారించాలని సూచననీటిపారుదల శాఖ అధికారుల రివ్యూ మీటింగ్ లో ఎమ్మెల్యే మేఘారెడ్డి వనపర్తి నియోజకవర్గ పరిధిలో నీటిపారుదల రంగాన్ని పూర్తిస్థాయిలో పటిష్టపరిచేందుకు రూ. 1323 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపినట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారుగురువారం వనపర్తి జిల్లా నీటిపారుదల శాఖ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఏర్పాటుచేసే రిజర్వాయర్లు, కాలువలు, లిఫ్టులతో పాటు అనేక మరమ్మత్తులను దృష్టిలో ఉంచుకొని రూ. 1323 కోట్ల రూపాయలకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందజేశామని ఇందుకు సంబంధించిన నివేదికలను పూర్తిస్థాయిలో తయారు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు గొల్లపల్లి రిజర్వాయర్ బుద్ధారం ఆన్లైన్ రిజర్వాయర్కే ఎల్ ఐ , డి 5, డి 8 కాలువల పటిష్టత, విస్తరణ, స్ట్రక్చర్ల ఏర్పాటు,డిస్ట్రిబ్యూటరీ సిస్టం, బుద్ధారం కుడి, ఎడమ కాలువల పటిష్టత, గణపురం బ్రాంచ్ కెనాల్, కర్నే తండా లిఫ్ట్, కాశింనగర్ లిఫ్ట్సంబంధించి పూర్తి వివరాలను సేకరించాలన్నారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ పరిధిలోని పలు చెరువులు కుంటలు చెక్ డ్యాముల నిర్మాణాలు మరమ్మత్తులను వెంటనే చెప్పటాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారుకార్యక్రమంలో నీటిపారుదల శాఖ సి ఈ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, డిసి ఈ వెంకట్ రెడ్డి, ఈ ఈ లు కేశవరావు, జగన్మోహన్ రెడ్డి, డి ఈ లు నరేందర్ రెడ్డి, అబ్దుల్ గఫార్, వెంకటరమణదేవి, రాజ్ కుమార్ కిరణ్ కుమార్ ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# యమ పాశంల కాటేసి ప్రాణాలు తీస్తున్న ఇసుక లారీలు





**అక్షర వేదం/కాటారం : మే, 8 :** మండల కేంద్రంలో గురు వారం జరిగిన రోడ్డు ప్రమాదం లో తుల్సె గారి రాజలింగం అని వ్యక్తిని దారుణంగా ఢీ కోట్టిన ఇసుక లారీ ఓవర్టేక్ చేయడానికి వేగంగా వెళ్లిన లారీ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడం వల్ల వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. కాటారంలో ఇసుక లారీలతో వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్న వైనం ఆగని ఇసుక దందా అతివేగమే ప్రమాదాలకి కారణం అవుతుంది. అధికారులు పట్టించుకోకపోవడమే దీని అంతటికి కారణం కాటారం మండలం జాతీయ రహదారి వెంబడి వెహికల్ స్పీడ్ డిటెక్షన్ కెమెరాలు పెట్టి అతివేగంగా వెళుతున్న వెహికల్స్ కి వెంట వెంటనే భారీ మొత్తంలో ఫైన్ వేయడం వల్ల నైనా ఇలాంటి ప్రమాదాలని అదుపులో ఉంటాయని అంటున్న ప్రజలు.

# తెలుగును కచ్చితంగా అమలు చేయాలి

- తెలుగు ప్రాధాన్యత పెంచాలి
- తెలుగు భాష చైతన్య సమితి...

**అక్షర వేదం,హైదరాబాద్:** రాష్ట్రంలో తెలుగు ప్రాధాన్యతను పెంచి రాష్ట్రంలోని సిబిఎస్ వంటి ఇతర అన్ని బోర్డులలో తెలుగును కచ్చితంగా అమలు చేయాలని తెలుగు భాష చైతన్య సమితి డిమాండ్ చేసింది. ప్రాథమిక పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులను నియమించి డిగ్రీ వరకు తెలుగును తప్పనిసరి సబ్జెక్టుగా చేస్తూ ప్రథమ భాషగా బోధించాలని కోరింది. గురువారం చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో తెలుగు భాషకు పట్టాభిషేకం పేరుతో తెలుగు భాష చైతన్య సమితి 12వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం, రచయిత నందిని సిద్ధారెడ్డి, ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు, ప్రొఫెసర్ కాసిం హాజరై మాట్లాడారు. సజీవంగా జీవిస్తున్న భాషకు విఘాతం కలిగిస్తే చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందన్నారు. అవసరం కోసం ఏ భాష నేర్చుకున్న తెలుగు మరవకూడదని సూచించారు. ప్రస్తుతం తెలుగు భాష ప్రమాదంలో ఉందని అందరం ఒక్కతాటిపై నిలబడి తెలుగు భాష కోసం పని చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ విషయంలో రాజకీయ నాయకులు వారి వారి పార్టీ మేనిఫెస్టోలో తెలుగు ప్రధాన అంశంగా ఉండాలని సూచించారు. అలానే రాష్ట్రంలోని అన్ని మేనేజ్మెంట్ లోని జూనియర్ డిగ్రీ కళాశాలలో కచ్చితంగా తెలుగు అధ్యాపకులు తెలుగు సెక్షన్ ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే అన్ని పరీక్షల్లో తెలుగుకు ప్రాధాన్యత ఇవ్వాలని, పరీక్షలు రాసే విద్యార్థులకు గ్రేస్ మార్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బడే సాబ్, రామకృష్ణ, చంద్రమౌళి, డాక్టర్ జయప్రకాష్, మల్లయ్య, నాలేశ్వరం శంకరం,బాలా చారి, జయ రాములు, మల్లికార్జున్, రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.




# ఆపరేషన్ సింధూర్ విజేతలకు మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల సంఘీభావం




**అక్షర వేదం/మంథని:మే8:** కాశ్మీర్ లోయలోని పహల్గాంలో 26 మంది పర్యాటకులను అత్యంత కిరాతకంగా హతమార్చి కలుగులో దాక్కున్న ఉగ్రవాదుల ఏరువేతలో భాగంగా ఆపరేషన్ సింధూరం పేరిట ఉగ్రవాద శిబిరాలపై విజయవంతంగా దాడులు జరిపిన భారత త్రివిధ దళాలకు,భారత ప్రధాని నరేంద్ర మోడీ,విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రి లకు మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ గురువారం సంఘీభావం తెలిపింది. మహిళలు శుభ సూచకంగా నుదుటన ధరించే సింధూరం ఉగ్రవాదుల శిబిరాలపై దాడులకు భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ అనే సంకల్పంతో నామకరణం చేసింది.ఆర్మీ,నేవీలకు నాయకత్వం వహిస్తున్న కర్నల్ సోఫియా ఖురేషి,ఐఏఎఫ్ రింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ నింగిలో శివంగిలుగా ఉగ్రమూకల శిబిరాలపై మెరుపు దాడి జరిపివారి స్థావరాలను భూస్థాపితం చేసి భారత పతాకాన్ని గగన వీధిలో ఎగరేసిన సందర్భంగా ప్రతి భారతీయుడు ప్రధానమంత్రికి మద్దతు తెలియజేస్తున్నారు.ఒకే జాతి,ఒకే దేశం నినాదంతో మనమంతా ముందుకు వెళదాం.దేశ ఐకమత్యాన్ని చాటుదామనీ డివిజన్ మీడియా జర్నలిస్టులు తెలిపారు.

# హనుమకొండలో 'ఐరా" చిల్డ్రన్ హాస్పిటల్ గొప్ప ప్రారంభం

- హనుమకొండలో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటైన 'ఐరా" చిల్డ్రన్ హాస్పిటల్



**హనుమకొండ, మే 7 (అక్షర వేదం):** హనుమకొండ లో గురువారం అత్యధిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన 'ఐరా" పిల్లల హాస్పిటల్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అందరికి అందుబాటులో పిల్లల హాస్పిటల్ ఉండటం గర్వకారణమని, ఈ హాస్పిటల్ లో అన్నిరకాల సదుపాయాలు ఉన్నాయని అన్నారు. బాలసముద్రం లోని ఏకాశీల పార్క్ పక్కన గల ఐరా హాస్పిటల్ లో అనుభవం గల డాక్టర్స్ ఉన్నారని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమం లో హనుమకొండ జిల్లా వైద్యధికారి డాక్టర్ అప్పయ్య, హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఏ. నవీన్, డాక్టర్ నవీన్ రెడ్డి, డాక్టర్ సందీప్, డాక్టర్ డి.సాయిచందర్, డాక్టర్ ఎం.రాజా, డాక్టర్ భరత్ రెడ్డి, డాక్టర్ అరుణ్, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ అరవింద్, డాక్టర్ రమేశ్, హాస్పటల్ మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే

- పీజీ కళాశాల అభివృద్ధికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కృతజ్ఞతలు

**అక్షరవేదం, గోదావరిఖని: మే08:** శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని గోదావరిఖని పీజీ కళాశాల అభివృద్ధికి ఒక ముఖ్యమైన మైలురాయి ఏర్పడింది. దాదాపు రూ. 9.97 కోట్లు విలువైన అకాడమిక్ నూతన భవన నిర్మాణానికి రూ.13.80 లక్షల వ్యయంతో ఎంబీఏ భవనానికి అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం రామగుండం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై, భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి, విద్యార్థులకు మంచి వసతులు కల్పించే దిశగా చర్యలు చేపట్టడాన్ని హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యా శాఖ మంత్రి శ్రీధర్ బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. వారి దూరదృష్టి విద్యపై ఉన్న ప్రత్యేక శ్రద్ధ కారణంగా ఈ నిర్మాణాలు నిజమైనవయ్యాయని పేర్కొన్నారు. విద్యార్థులకు ఆధునిక తరహా తరగతి గదులు, సాంకేతిక శిక్షణకు అనుకూలమైన వసతులు, కాలేజీ ప్రాంగణ అభివృద్ధి వంటి కార్యక్రమాలు విద్యా ప్రమాణాల పెంపుకు తోడ్పడనున్నాయి. గోదావరిఖని ప్రాంత విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని మెరుగైన అవకాశాలను కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్, ప్రిన్సిపల్, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ

**అక్షర వేదం/రాయికల్ మే 08:** రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామం లో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పర్యటనలో భాగంగా ట్రాక్టర్ ద్వారా గాయపడిన వాసరి రాయమల్లు మరియు శేఖర్ రవితేజ వారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ కార్యక్రమం లో భూపతిపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్ రాయికల్ మండల బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గోపి రాజిరెడ్డి రాయికల్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ జగదీశ్వర్ రెడ్డి రాయికల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జక్కుల సాగర్ మరియు ఏనుగు హనుమాన్లు కాశిరెడ్డి సంతోష్.హరీష్. విష్ణు. బద్దంజీవన్.సాయి కుమార్ కూడుకరాజ్...ఆకాష్.మరియు వివిధ హోదా లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మలేషియాలో అంతర్జాతీయ కరాటే పోటీల్లో మంథని విద్యార్థి ప్రతిభ



**అక్షర వేదం/మంథని:మే 8:** మంథని జపాన్ షిటోరియు కరాటే మెట్టు హాసినిమే తొమ్మిదవ తేదీ నుండి 12వ తేదీ వరకు మలేషియాలోని హైపోసిటీ కౌన్సిల్ స్పోర్ట్స్ హాల్లో నిర్వహించే అంతర్జాతీయ కరాటే పోటీలకు పెద్దపల్లి జిల్లా మంథని కి చెందిన జపాన్ షిటోరియు కరాటే అకాడమీ శిక్షకులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో మెట్టు హాసిని 19 సం"రాలు 61 కేజీలు కథ కుమితే విభాగాలలో ఎంపిక కావడం జరిగింది. ఈ అంతర్జాతీయ కరాటే పోటీలు మలేషియా కు ఎంపికైన మెట్టు హాసిని జపాన్ షిటోరియు శికొకాయి, కరాటే ఇండియా అధ్యక్షులు భరత్ శర్మ తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ జపాన్ షిటోరియు కరాటే జాతీయ ఉపాధ్యక్షులు పిపాపయ్య, రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య,ఎం రామస్వామి,శ్రీనివాస్ఇన్స్ట్రక్టర్ నాగేల్లి రాకేష్,కావేటి శివ హర్షినిని అభినందించారు.

# భారత జవాన్లకు వర్తక సంఘాల ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ

**అక్షర వేదం/మంథని:మే 8:** శుక్రవారంరోజున సాయంత్రం 6.00 గం.లకు గాంధీ చౌక్ నుండి పూలే విగ్రహం,శ్రీపాద చౌక్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో మంథని పుర ప్రముఖులు,ప్రజలు,కుల సంఘాలు, వర్తక ,వాణిజ్య వ్యాపార సంస్థలు సాయంత్రం 6 గంటలకు బందు చేసి సంఘీభావ ర్యాలీలో పాల్గొనగలరని వారు తెలిపారు.

# ఉచిత శిక్షణ శిబిరాల క్రీడా సామాగ్రిని పంపిణీ



**అక్షర వేదం/భూపాలపల్లి : మే, 8 :** వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్,స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ వారి ఆదేశాలు జిల్లా కలెక్టర్ అనుమతితో జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో వేసవి ఉచిత శిక్షణ శిబిరాలు జిల్లా లోని వివిధ మండలాల్లో నిర్వహించడం జరుగుతుంది. వీటికి సంబంధించిన క్రీడా సామాగ్రి జిల్లా కి రావడం జరిగినది. వీటిని అడిషనల్ కలెక్టర్, రెవెన్యూ , అశోక్ కుమార్ చేతుల మీదుగా క్యాంప్ కోచ్ ల కి పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో డి వై ఎస్ ఓ చిర్ర రఘు , కార్యాలయ సిబ్బంది శివసాగర్, వేసవి శిక్షణ శిబిరాల కోచ్ లో హాజరు అయినారు.



## సరస్వతి పుష్కరాల కోసం తాత్కాలిక బస్ స్టేషన్ ఘాట్ల అధికారుల పరిశీలన

అక్షర వేదం/భూపాలపల్లి : మే, 8: గురువారం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కరీంనగర్ సోలమన్, వరంగల్ ఆర్.ఎం, కరీంనగర్ ఆర్.ఎం గ, డిప్యూటీ ఆర్.ఎం (ఓ) వరంగల్, డిప్యూటీ ఆర్.ఎం (ఓ) కరీంనగర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వరంగల్, డి.యం, భూపాలపల్లి, డి.యం, పర్కాల, డి.యం, మంచిర్యాల కలిసి కాళేశ్వరంలో జరగబోయే సరస్వతి పుష్కరాలు (15-05-2025 నుండి 26-05-2025 వరకు) అక్కడ తాత్కాలిక బస్ స్టేషన్ మరియు ఘాట్లను సందర్శించారు.ఈ సందర్భనలో, తాత్కాలిక బస్ స్టేషన్ వద్ద గ్రౌండ్ లెవలింగ్, విద్యుత్ పనులు, తాగునీరు, మరియు టాయిలెట్ల ఏర్పాట్లను సమీక్షించి, హనుమకొండ కాళేశ్వరం, మంచిర్యాల కాళేశ్వరం, గోదావరిఖని మంచిర్యాల కాళేశ్వరం మార్గాల్లో స్పెషల్ మరియు రెగ్యులర్ సర్వీసులు నడపడానికి ప్లాన్ ఆపరేషన్ పై చర్చించారు, ప్రస్తుతం హనుమకొండ, మంచిర్యాల, మంథనీ, గోదావరిఖని, వంటి వివిధ ప్రాంతాల నుంచి కాళేశ్వరం వరకు 67 బస్ ట్రిప్స్ నిర్వహించబడుతున్నాయి. రాబోయే సరస్వతి పుష్కరాల సందర్భాన్ని దృష్టిలో ఉంచుకుని, భక్తుల రద్దీకి అనుగుణంగా మరియు వారి రవాణా సౌకర్యార్థం 400 బస్ ట్రిప్స్ నిర్వహించేలా ప్రణాళిక రూపొందించబడింది. ప్రత్యేక బస్సులకు టిక్కెట్ ధర 1.5 ధర ఉంటుంది . రద్దీని దృష్టిలో పెట్టుకొని బస్సుల సంఖ్య పెంచాలని సూచించారు.

## ఫారెస్ట్ అధికారుల అవివేకమైన తీరు



అక్షర వేదం/కోటపల్లి: మే, 8: మండల పిన్నారం గ్రామంలో రైతుల ఇండ్లలో చొరబడి బీభత్సం సృష్టించిన ఫారెస్ట్ అధికారులు ఎప్పుడో దున్నిన భూమినీ ట్రాక్టర్లను ఇంటికొచ్చి తీసుకెళ్ళుట న్యాయమేనా, స్త్రీలను పురుషులను అవమానపరిచి ట్రాక్టర్లు తీసుకపోవడు సమంజసమేనా, న్యాయం చేయండి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గారు, జిల్లా అధికారులు న్యాయం చేయండి ఇదివరకు పోడు భూములను కొత్తగా పోరకలు కొట్టి దున్నినచో స్పాట్ల ట్రాక్టర్లను కేసులు బుక్ చేసేవారు, కాలం మారింది, ప్రభుత్వం మారింది, శివరాత్రికి దున్నిన భూమికి, అప్పుడుఏ టాక్టర్ తో దున్నరో తెలువది, దానికి సంబంధించిన ట్రాక్టర్లు ఇంటి దగ్గరికి వచ్చి, మహిళలను, పురుషులను బెదిరించి, తీసుకువెళ్లడానికి వచ్చుట న్యాయమేనా, పోలీసులను వెంటబెట్టుక వచ్చుట న్యాయమేనా, న్యాయం చేయండి కోటపల్లి మండల ప్రజలు, క్రొత్తగా పోడు వ్యవసాయం చేసేవారు కాదు వారి తాతల తండ్రుల నుంచి ఆ పోడు వ్యవసాయం, చేస్తున్నారు. ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు బౌండరీ లైన్ పెట్టుకున్నారు ఆలోపున వీళ్ళు దున్నుతున్నారు వారు వేసిన ఫెన్సింగ్ దాటి వెళ్ళటం లేదు, దీనిని కోటపల్లి మండల బిజెపి పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది, కోటపల్లి మండల ఫారెస్ట్ అధికారులు సమన్వయం తో వ్యవహరించండి.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అన్న జన్మదిన వేడుకలు

అక్షర వేదం/హుజురాబాద్: తెలంగాణ ఉద్యమకారుడు ప్రస్తుత రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్న 58 జన్మదినం సందర్భంగా హుజురాబాద్ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల మైదానంలో మొక్కలు నాటి ప్రభాకర్ అన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ గౌడ్, ఉపాధ్యక్షులు మేకల రాజు కుమార్, చల్లూరి విష్ణువర్ధన్, మరియు ప్రధాన కార్యదర్శి పంజాల రాజు గౌడ్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పిట్ట సాయి, బాలు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



# ఇంజనీరింగ్ విద్యార్థుల నైపుణ్య శిక్షణకు వినూత్న కార్యక్రమం: మంత్రి శ్రీధర్ బాబు



అక్షర వేదం/హైదరాబాద్: యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించే మరో వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు 'ప్లేస్ మెంట్ సక్సెస్ ప్రోగ్రాం' కింద ఐదు నెలల శిక్షణనిచ్చి ఉద్యోగాలకు సంసిద్ధులుగా తీర్చిదిద్దేందుకు ముందుకొచ్చిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అయాన్ (TCS iON) యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గురువారం నాడు సచివాలయంలో మంత్రి సమక్షంలో దీనికి సంబంధించి హైదరాబాద్ జెఎన్ టియు - టీసీఎస్ ఐయాన్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పి యువతను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని ప్రారంభించామని శ్రీధర్ బాబు తెలిపారు. 'సాంకేతిక నైపుణ్యాలు లేకుండా డిగ్రీలతో ఉద్యోగాలు రావడం కష్టం. దీనిని అర్థం చేసుకున్నందునే శిక్షణ పైన దృష్టి సారించాం. చదువు పూర్తి చేసే సమయానికి ప్రతి ఒక్కరికీ ఏదో ఒక అంశంలో నైపుణ్యం పెంచగలిగితే ఉద్యోగాలు ఇవ్వడం కోసం కంపెనీలు వాటికవే పరుగెత్తుకుంటూ వస్తాయి. టీసీఎస్ ఐయాన్ సంస్థ మొదటి దశలో ప్రతి ఐదు నెలల(20 వారాల)కు వంద మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ట్రెయినింగ్ ఇచ్చి ఉద్యోగాలకు సిద్ధం చేస్తుంది. ఆ సంస్థతో ఎంప్యానెల్ అయిన మూడు వేలకు పైగా కంపెనీలు వీరిలో ప్రతిభావంతులను ఎంపిక చేసుకుని ఉద్యోగాలు కల్పిస్తాయి. పైలట్ కార్యక్రమం కింద మొదట మంథనిలోని జెఎన్ టియూ కళాశాల విద్యార్థులకు ప్లేస్ మెంట్ సక్సెస్ ప్రోగ్రాం కింద నైపుణ్య శిక్షణకు ఎంపిక చేస్తాం. గత ఏడాది దేశంలో యువత ఉపాధి కల్పన 44.3% %in 2023 శీ% 42.6% కు పడిపోయింది'. తెలంగాణాలో ఈ పరిస్థితి లేకుండా చూసేందుకే నైపుణ్య శిక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని శ్రీధర్ బాబు వెల్లడించారు. గ్రామీణ ప్రాంత యువతను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగ సంసిద్ధత కార్యక్రమాలు రూపొందిస్తున్నట్టు తెలిపారు. అవగాహన ఒప్పంద కార్యక్రమంలో టీసీఎస్ ఐయాన్ గ్లోబల్ హెడ్ వెంగుస్వామి, స్కిల్ ఎడ్యుకేషన్ బిజినెస్ హెడ్ స్మృతి ముల్యే, జెఎన్ టియు వైస్ ఛాన్సలర్ ప్రొ. టి కిషన్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు ఆస్తిపన్ను వసూళ్లలో రామగుండం టాప్..!

- ఎర్లీ బర్డ్ ఆఫర్లు ఆస్తి పన్ను అధిక మొత్తంలో వసూలు చేయడంలో కృషిచేసిన సిబ్బందిని జెసి, కమిషనర్ అరుణశ్రీ అభినందించారు






అక్షరవేదం/గోదావరిఖని: మే 08: రామగుండం నగర పాలక సంస్థ ఎర్లీ బర్డ్ ఆఫర్ లో ఆస్తి పన్ను వసూలు చేయడంలో ఇతర మున్సిపల్ కార్పొరేషన్ లతో పోలిస్తే ప్రథమ స్థానంలో నిలిచి ఉత్తమ ప్రతిభ కనబరిచిందని అడిషనల్ కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ జె అరుణశ్రీ బుధవారం ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 ఆస్తిపన్ను చెల్లించిన వారికి పన్ను మొత్తంలో ఐదు శాతం రాయితీ ప్రకటిస్తూ ప్రభుత్వం ఏప్రిల్ మొదటి వారంలో ఎర్లీ బర్డ్ ఆఫర్ ప్రకటించింది. ఎర్లీ బర్డ్ ఆఫర్ గడువు మొదట ఏప్రిల్ 30తో ముగిసిపోయినప్పటికీ ప్రజల అభ్యర్థన మేరకు మే 7 వరకు ప్రభుత్వం పొడిగించింది. గడువు ముగిసిపోయే సమయానికి రామగుండం నగర పాలక సంస్థ 47.91 శాతం పన్ను వసూలు సాధించి ఇతర మున్సిపల్ కార్పొరేషన్లతో పోలిస్తే ప్రథమ స్థానంలో , రాష్ట్రంలోని 151 పట్టణ స్థానిక సంస్థలలో నాలుగవ స్థానంలో నిలిచిందన్నారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో 51,033 ఆస్తి పన్ను అస్సెస్మెంట్లు ఉండగా మొత్తం పన్ను డిమాండ్ రూ 19.14 కోట్లు ఉంది. ఇందులో 13, 915 పన్ను అస్సెస్మెంట్ల నుండి రూ 9.7 కోట్లు వసూలయింది. రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , కమిషనర్ గా వ్యవహరిస్తున్న అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) అరుణ శ్రీ ఎప్పటికప్పుడు పన్ను వసూళ్ల పురోగతిని సమీక్షిస్తూ సిబ్బందికి మార్గ నిర్దేశం చేయడంతో స్వల్ప వ్యవధిలోనే రామగుండం నగర పాలక సంస్థ ఈ ఘనత సాధించింది. పన్ను వసూళ్లలో రామగుండం నగర పాలక సంస్థ ముందంజలో ఉండడానికి కృషి చేసిన డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఆర్.ఓ ఆంజనేయులు, ఆర్ఐ లు శంకర్ రావు, ఖాజా, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లను రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి , కమిషనర్ అభినందించారు.

# సిఎంపిఎఫ్ పాస్‌బుక్‌లు ఇవ్వాలి..!

- ఆర్జీవన్ ఏరియా వర్క్ షాప్ డివైజిఎంకి వినతి పత్రం అందించిన కన్వేయర్ డ్రైవర్స్..!



అక్షర వేదం/గోదావరిఖని: మే 08: సింగరేణిలో కొన్ని కన్వేయన్స్ వాహనాలకు గత 2, 3 సంవత్సరాలుగా డ్రైవర్ల వేతనాల నుండి సిఎంపిఎఫ్, పెన్షన్ డబ్బులను కట్ చేస్తున్నారని. వాటికి సంబంధించిన వివరాలను పాస్ పుస్తకాలను నేటికి డ్రైవర్లకు ఇవ్వలేదు. డబ్బులను ప్రతి సంవత్సరం సిఎంపిఎఫ్ కార్యాలయానికి పంపించాలి. కానీ నేటి వరకు సిఎంపిఎఫ్ వివరాలను వి.వి స్టేట్మెంట్లను డబ్బులను పంపలేదు. కార్మికులు సిఎంపిఎఫ్ కార్యాలయంలో విచారణ చేయగా అక్కడ వారి వివరాలు లేవని చెపుతున్నారు. దీనితో డ్రైవర్లలో తమ డబ్బులపై అనుమానాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మిగతా డ్రైవర్లకు కూడా 1ఏప్రిల్2024 నుండి సిఎంపిఎఫ్ అమలు అవుతున్నది. కాని నేటికి వారికి పర్మినెంట్ సిఎంపిఎఫ్ నెంబర్లు కెటాయించలేదని. యాజమాన్యం జోక్యంచేసుకొని తక్షణం గత 2, 3 సంవత్సరాలుగా సిఎంపిఎఫ్ కట్ అవుతున్న వారికి సిఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు, ఫాం - వై.వై (వి.వి స్టేట్ మెంట్) 1.04.2024 నుండి అమలు అవుతున్న వారికి పర్మినెంట్ సిఎంపిఎఫ్ నెంబర్లు ఇప్పించాలని కోరారు. ఈ మేరకు గురువారం వర్క్ షాప్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ పిట్ కార్యదర్శి బలుసు రవి, సిఐటియు ఆర్జీవన్ కార్యదర్శి మెండె శ్రీనివాస్, కన్వేయన్స్ డ్రైవర్స్ పి రవీందర్, ఎం నరేష్, యు తిరుపతి, డి అంజయ్య, యు శేఖర్, పి నాగరాజు, ఏ సాగర్, ఎస్కే జావీద్, సందీప్, రాకేష్, వికాస్, కే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# 20న జరిగే సమ్మెలో ఆర్ఎఫ్సిఎల్ కార్మిక వర్గం పాల్గొనాలి

- ఆర్ఎఫ్సిఎల్ యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చిన కార్మిక సంఘాలు
- మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఒక్క తాటిపైకి రావాలి



అక్షర వేదం/గోదావరిఖని: మే 08: పెద్దపల్లి జిల్లా కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆర్ఎఫ్సిఎల్ లో సమ్మె నోటీసు అందజేశారు. ఆర్ఎఫ్సిఎల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు అంబటి నరేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారీ సునీల్, సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, టియుసిఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్, ఐ ఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, టి సి కె ఎస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, ఏఐఎఫ్ టు యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి రత్నకుమార్ మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం గద్దెనెక్కినప్పటినుండి కార్మిక చట్టాలను కాలరాస్తున్నది. నాలుగు లేబర్ కోర్లను ప్రవేశపెట్టి పోరాడి సాధించుకున్న హక్కులపై దాడి చేస్తున్నది. కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా తయారు చేసేందుకు కొత్త చట్టాలను రూపొందించింది. ఈ విధానాల పైన దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఫెడరేషన్లు స్వతంత్ర సంఘాలు అన్ని కలిసి మే 20వ తేదీన జాతీయ సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ సమ్మె కార్మికులకు ప్రయోజనాల కోసం కార్మిక హక్కుల కోసం కార్మిక చట్టాల కోసం జరుగుతున్న సమ్మె. ఈ సమ్మెలో సమస్త కార్మిక వర్గం పాల్గొని మోడీ ప్రభుత్వానికి ఒక గుణపాఠం చెప్పాలి. ఈ సమ్మెలో ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు అంతా కూడా పాల్గొని మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఐ రాజేశం, శనగల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాల భవన నిర్మాణం పనులకు భూమిపూజ

అక్షర వేదం/మానకొండూర్: మండలం శ్రీనివాస్ నగర్ లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల భవన నిర్మాణ పనులకు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. భవ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధి, మండల విద్యాధికారి మధుసూదనాచారి, స్కూల్ ప్రిన్సిపాల్ స్వప్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు పిట్టల సతీష్, రామానుజం, రామిడి తిరుపతి, బండి మల్లేశం,ఎన్.బాబురావు, మాతంగి సహదేవ్, మహేందర్, కోండ్ర సురేష్, ఇర్ఫాన్,మడుపు ప్రేమ్ కుమార్, సాయిరి దేవయ్య, కనకం కుమార్, చిరంజీవి,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్కతో రివ్యూ మీటింగ్

● గిరిజన ఆశ్రమ కాంట్రాక్టు ఉపాధ్యాయులు





**అక్షర వేదం/భూపాలపల్లి : మే 8:** గురువారం రోజు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ యొక్క సమస్యలపై జనవరి 3 2025 న జరిగిన రివ్యూ మీటింగ్ లో ఆరోజు ప్రస్తావించిన అంశాలపై పూర్తయినవి, పూర్తి కానివి, ఇంకా కావలసినవి విషయాలపై మంత్రి సీతక్క, సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సి ఆర్ టి, ల రాష్ట్ర కమిటీ విన్నపం మేరకు గురువారం మంత్రి సీతక్క చాంబర్లో చర్చించడం జరిగింది. అనివార్య కారణాల వల్ల చనిపోయిన సి ఆర్ టి ఉపాధ్యాయులకు తక్షణమే 30000/- రూపాయలు అందజేసే విధంగా ఉత్తర్వులు వచ్చాయని 10 నెలలకు బదులుగా 12 నెలల జీతం ప్రతి సంవత్సరం ఆటోమేటిక్ రెన్యువల్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని,ఎమ్ టి ఎస్, ఫైనాన్స్ పర్మిషన్ తీసుకుని హైకోర్టు ఆర్డర్ ప్రకారంగా 2102 మంది ఉపాధ్యాయులకు 15 నుండి 25 రోజుల లోపల అమలయ్యే విధంగా చూడాలని61 సంవత్సరాలతో కూడిన ఎం టి ఎస్ గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పుకున్నారు. కోర్టు ఆదేశాలు లోబడి 229 మంది సీ ఆర్ టి లకు రెగ్యులర్ చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఐటీడీఏ ఉట్నూర్ పరిధిలో తొలగించబడిన సి ఆర్ టి లకు వెంటనే విధులకు తీసుకోవడానికి కమిషనర్ కి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సి ఆర్ టి వ్యవస్థలో ఆర్థిక పరమైన అంశాలను మరియు పాఠశాల సంబంధించిన సామాజిక అంశాలలో వ్యవస్థను పక్కదారు పట్టిస్తూ ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తున్న తెలంగాణ రాష్ట్రంలో 25 మంది సీ ఆర్ టి, లపై విచారించి ఒకవేళ దోషులుగా నిరూపణ అయితే తగు చర్యల తీసుకోవడానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ప్రతి జిల్లాలో ఒకే పాఠశాలలో పనిచేస్తు 8 సంవత్సరాల దాటిన ప్రతి ఒక్క సి ఆర్ టి కి మార్పులు చేర్పులు చేయడానికి అడిషనల్ డైరెక్టర్ అన్ని జిల్లాల్లో ఆదేశాలు దారి చేయడం జరిగింది. రాష్ట్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పదో తరగతిలో 95% ఉత్తీర్ణ సాధించినందుకు రాష్ట్రంలో పనిచేస్తున్న సి ఆర్ టి, లందరినీ మెచ్చుకొని రాష్ట్ర కమిటీకి అభినందలు తెలిపిన మంత్రిఈ సమావేశంలో మా లోతు సోమేశ్వర్ రాష్ట్ర అధ్యక్షులు, పోదెం రవీందర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, లావుడియా హరిలాల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ధరావత్ బాలాజీ రాష్ట్ర కోఆర్డినేటర్, శ్రీను రాష్ట్ర కోశాధికారి, జైపాల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

---

# రామగుండంలో భద్రత అధికారులు అప్రమత్తంగా ఉండాలి: సీపీ

● ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భద్రత ఏర్పాట్ల పై రామగుండం పోలీస్ కమిషనర్ సమీక్షా సమావేశం ● అన్ని శాఖల సమన్వయంతో... యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి.: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




**అక్షర వేదం/రామగుండం కమిషనరేట్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గురువారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధ్యక్షతన రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా పరిధిలోని సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సిఎల్, ప్రధానమైన ఇండస్ట్రియల్ సంస్థల అధికారులు, భద్రతాధికారులు, కమిషనరేట్ పరిధిలోని డిసిపిలు ఏసిపిలతో భద్రతా పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించడంతోపాటు ప్రధాన మైన సంస్థల ప్రాంతాల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ రక్షణ వ్యవస్థ, భద్రతా వ్యవస్థను కట్టదిట్టం చేయాలని అధికారులకు పోలీస్ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారు. రామగుండం కమీషనరేట్ ప్రాంత రక్షణ పరంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ అన్ని శాఖల యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఇండస్ట్రీయల్ సంస్థల వద్ద భద్రతను పెంచాలన్నారు. అత్యవసర సర్వీసులు అందించే విభాగాల ఉద్యోగులు, అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసి, నిరంతర నిఘా, పర్యవేక్షణ చేపట్టాలని సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెంటనే అమలు చేయడానికి చర్యలు అన్ని భద్రత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమీషనరేట్ పరిధిలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్., పెద్దపెల్లి డిసిపి కర్ణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, సుధేష్ జంకర్ సి ఐ ఎస్ ఏ /ఎసి, సర్వర్ సిఐఎస్ఎఫ్ కమాండెంట్, ఎస్ఏ రాజు, డిప్యూటీ కమాండెంట్, ఎన్టిపిసి ఈడి చందన్ కుమార్ సమత, లలిత్ కుమార్ ఆర్ జి వన్ జీఎం, రాముడు జిఎం. ఆర్ జి -2, ఎం సుదర్శన్ రావు ఆర్ జి త్రీ జి ఎం, ఎం శ్రీనివాస్ జి ఎం శ్రీరాంపూర్, ఉదయ్ ఆర్ ఎఫ్ సి ఎల్ సి జి ఎం., సోమనాథ్ సంక డిజిఎం హెచ్ఆర్ ఎన్ టి పి సి, భగవాన్ రెడ్డి మంచిర్యాల్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, అనిల్ కుమార్ పెద్దపల్లి డిస్టిక్ ఫైర్ ఆఫీసర్,బి. రాంబాబు ఏ ఈ ఈ పార్వతీ పంప్ హౌస్, రాకేష్ రెడ్డి, హెచ్పిఎల్, రామగుండం, రవి రాజ్ ఐఓసీఎల్ రామగుండం, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసిపిఎం రమేష్ మంచిర్యాల ఐఎఫ్ఎస్సి జైపూర్ ఏసిపి ఆర్ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, సిఐఎస్ఎఫ్, సిఆర్పిఎఫ్ అధికారులు, సింగరేణి ఎన్ టి పి సి, ఆర్ ఎఫ్ సి ఎల్, తదితర సంస్థల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# నాయకుడా నూరేళ్లు వర్ధిల్లు

● ఉపాధి కూలీల మధ్యల పుట్టిన రోజు వేడుకలు జరిపిన కాంగ్రెస్ నేతలు

● కూలీలకు సల్ల ప్యాకెట్లు పంపిణీ చేసిన అజ్జు యాదవ్

**అక్షర వేదం/సిద్దిపేట:** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు తన అభిమాన నాయకుడు శ్రీ పొన్నం ప్రభాకర్ గారి 58 వ పుట్టిన రోజు సందర్భంగా వారిపై అభిమానంతో సిద్దిపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఉపాధి కూలీలకు సల్ల ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సల్ల ప్యాకెట్లు తీసుకున్న ఉపాధి హామీ కూలీలు మంత్రి పొన్నం ప్రభాకర్ ను నాయకుడా నిండు నూరేళ్లు వర్ధిల్లు అంటూ దీవించారు, తన వద్దకు వచ్చే వారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకొని తీర్చే మంత్రి మాకు అందుబాటులో ఉండడం చాలా సంతోషమని అన్నారు. అలాగే సిద్దిపేట బస్టాండ్ లో మా గ్రామం పేరు ఒక ప్లాట్ ఫారంపై ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని గుర్తు చేసుకున్నారు. అనంతరం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సిద్దిపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్, కాంగ్రెస్ నాయకులుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్,చిన్నకోడూరు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చింతల రాజు యాదవ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చింతల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భైరోజు రమేష్ చారి, గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్,రాజబోయిన మల్లేశం యాదవ్, కూన సంతోష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో అర్ధరాత్రి ఆపరేషన్ చబుత్రా..!

● అర్ధరాత్రి రోడ్లపై జులాయి గా తిరుగుతూ, అసాంఘిక, చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న వ్యక్తులే లక్ష్యంగా ఆపరేషన్ చబుత్రా: సిఐ

● గోదావరిఖని 1 టౌన్ పోలీసుల అధ్వర్యంలో అర్ధరాత్రి ముమ్మర తనిఖీలు



**అక్షరవేదం/గోదావరిఖని: మే 08:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో ఆపరేషన్ చబుత్రా ను నిర్వహించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తో కలిసి బైక్ పై పెట్రోలింగ్ చేస్తూ రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు, వీధులు, రోడ్ల పై గుంపులుగా జులాయిగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, మద్యం సేవించి రోడ్లపై ద్విచక్ర వాహనాలతో తిరుగుతున్న యువకులను, అనుమానస్పదంగా తిరుగుతున్న 60మంది యువకులను, 29 బైక్ లు, 01, కారు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారికీ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. పట్టుబడిన వారిపై ఇ - పెట్టి కేసు నమోదు చేసి, కౌన్సిలింగ్ నిర్వహించి భవిష్యత్తు మరల పట్టుబడినచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఆపరేషన్ చభుత్ర లో గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ రమేష్, శ్రీనివాస్, భూమేష్, కోటేశ్వర్ లు, పోలీస్ స్టేషన్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆవుల శ్రీధర్ సోదరి ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**అక్షర వేదం/రామన్నపేట మే: 8:** రామన్నపేట మండలం నీర్నాముల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీధర్ సోదరి ఎంగేజ్మెంట్ కార్యక్రమం రామన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్ లో జరగగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పోషబోయిన మల్లేశం నీల దయాకర్ బొక్క మాధవరెడ్డి ఎండి అమీర్ బద్దుల రమేష్ నాయకులు జంగిలి నరసింహ ఆవుల నరేందర్ బొల్లం సతీష్ ముక్కామల సత్తయ్య వల్లే. శేఖర్ రెడ్డి చల్లమల్ల గోవర్ధన్ ఎండి మోసబ్ సింగన బోయిన దశరథ గొలుసుల సత్తయ్య నోముల పెద్ద శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది

## బొడ్రాయి పండుగ మహొత్సవంలో పాల్గొన్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**అక్షర వేదం/రామన్నపేట మే 8:** రామన్నపేట మండలం సర్నేనిగూడెం గ్రామంలో బొడ్రాయి పండుగ గ్రామదేవతల పండుగలకునకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై గ్రామ దేవతల ఆశీస్సులు సర్నేనిగూడెం గ్రామం పై ఉండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పోషబోయిన మల్లేశం బొక్క మాధవరెడ్డి దర్నే.రాణి ఎడ్ల మహేందర్ రెడ్డి సాల్వేర్ అశోక్ వేమవరం సుధీర్ బాబు బద్దుల రమేష్ ఎస్.కె చాంద్ బత్తుల వెంకన్న దార్నే. భాస్కర్ నీల దామోదర్ మిర్యాల మల్లేశం ఎడ్ల నరేందర్ రెడ్డి మద్యపూరి ఐలయ్య బొడ్డుపల్లి రాజు కడారి మల్లేశం పిట్ట మహేందర్ రెడ్డి నోముల లింగస్వామి జంగయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

## కట్ట బాల్ రెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు - కోడలు కూతురు- అల్లుడు భార్య అమ్మానాన్న అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**అక్షర వేదం/రామన్నపేట మే 8:**రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన కట్ట బాల్ రెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్ధంగా అమ్మానాన్న అనాధాశ్రమం చౌటుప్పల్ నందు కుమారుడు -కోడలు కట్ట వెంకట నరసింహారెడ్డి మాలతి కుమార్తె- అల్లుడు అంబటి ఉపేంద్రమ్మ రవీందర్ రెడ్డి (సింగిల్ విండో వైస్ చైర్మన్ రామన్నపేట)భార్య కట్ట పుష్పమ్మఅన్నదాన కార్యక్రమం నిర్వహించినారుఈ కార్యక్రమంలో కూతురు గుత్త శాంతమ్మ మనవడు గుత్తా శివమణి రెడ్డితదితరులు పాల్గొన్నారు

## గొంగిడి మహేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీజేయూ జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా

**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి జిల్లా మే8:** ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు యాదగిరిగుట్టలో ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా వారిని శాలువతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్షానూర్బాబా. వారితోపాటుజర్నలిస్టులు పాల్గొన్నారు.




# నా మహాభారతంలో నేనే కృష్ణుడిని మనసులో మాట వెల్లడించిన అమీర్ ఖాన్



మహాభారతం కల నెరవేర్చే క్రమంలో బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ ఒక్కో విషయం వెల్లడిస్తున్నాడు. అతిపెద్ద పాన్ ఇండియా ప్రాజెక్ట్ అయిన మహాభారతంపై ఎప్పటికప్పుడు వార్తలు వస్తూనే ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్ తన డ్రీమ్ అని అమీర్ ఖాన్ ఇప్పటికే చాలా సార్లు ప్రకటించారు. ఇక తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి మరోసారి స్పందించారు అమీర్ ఖాన్. 'ఈ సినిమాను ఈ ఏడాదిలోనే ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇందులో నాకు కృష్ణుడి పాత్ర చేయాలని ఉంది. ఆ పాత్ర నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. ఒక పాత్రలో ఇన్ని రకాల వేరియేషన్స్ ఉంటాయా అనిపించేలా ఉంటుంది కృష్ణుడి పాత్ర. ఆ పాత్రలో నటించడం చాలా కష్టం. అందులో ఉండే అన్ని షేడ్స్ విభిన్నంగా ఉంటాయి. అందుకే ఆ పాత్ర చేయాలని ఉందని తెలిపారు. ఈ మహాభారతంను ఒక మూవీలో చూపించలేం. దాన్ని కొన్ని భాగాలుగా చూపించొచ్చు. ఆ మూవీ స్క్రిప్ట్ కోసమే కొన్నేళ్ల టైమ్ పడుతుంది. త్వరలోనే అది నెరవేరుతుందని ఆశిస్తున్నాను. ప్రస్తుతం సినిమాల పరంగా కొంత స్పీడ్ తగ్గింది. కానీ నా సినిమాల కోసం ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అన్ని తీసుకుంటున్నాను. నా సినిమాల్లో నేను లాభాల్లో షేర్ తీసుకుంటాను. హిట్ అయితే మాత్రమే ఈ షేర్ తీసుకుంటా. ఒకవేళ ఫ్లాప్ అయితే ఒక్క రూపాయి కూడా తీసుకోను. ఎందుకంటే సినిమా నష్టాల్లో కూడా నేను బాధ్యత తీసుకోవాలి అనుకుంటాను' అంటూ చెప్పుకొచ్చాడు అమీర్ ఖాన్. మొత్తంగా మహాభారతం ఎలా తీస్తారన్న ఆసక్తి నెలకొంది.

# హరిహరవీరమల్లు షూటింగ్ పూర్తి




**- జూన్ 12న విడుదలకు డేట్ ఫిక్స్**

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి బిగ్ అప్‌డేట్ వచ్చింది. హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ఫైనల్‌గా కంప్లీట్ అయిపోయింది. ఎన్నో అవాంతరాల తర్వాత ఈ మూవీ రిలీజ్ డేట్ గురించి క్లారిటీ- వచ్చేసింది. మొదట మే 9 అని అధికారికంగా అనౌన్స్ చేసినా, షూటింగ్ జస్ట్ రెండు మూడు రోజుల క్రితమే ముగిసింది కాబట్టి, అంత తొందరగా రిలీజ్ చేయడం కాస్త కష్టమే. ఇప్పుడు తాజా బజ్ ఏంటంటే, ఈ సినిమా జూన్ 12న థియేటర్స్‌లో సందడి చేయబోతోంది! ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేస్తూ లీడింగ్ టికెట్ సెల్లింగ్ ఎ÷-లాట్‌ఫాం బుక్ మై షో జూన్ 12 డేట్‌తో 'కమింగ్ సూన్' అంటూ ఫైర్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేసింది. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఇప్పటికే హైప్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యి దాదాపు నాలుగేళ్లు అవుతోంది. 2020లో అనౌన్స్ అయిన హరిహర వీరమల్లు షూటింగ్‌లో కోవిడ్ పాండమిక్, పవన్ కళ్యాణ్ రాజకీయ కమిట్‌మెంట్స్ వల్ల బోలెడు డిలేస్ ఫేస్ చేసింది. ఆయన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎంగా బిజీగా ఉండటంతో షూటింగ్ కాస్త స్లో అయింది. అయినా, 2024 సెప్టెంబర్‌లో విజయవాడలో సెట్‌లో షూటింగ్ రీస్టార్ట్ అయ్యి, మే 6, 2025 నాటికి ఫైనల్‌గా వ్రాప్ అయిపోయింది. ఇప్పుడు పోస్ట్-ప్రొడక్షన్, ÷ఎఎ÷, డబ్బింగ్ వర్క్ ఫుల్ స్పీడ్‌లో జరుగుతోంది. పవన్ కళ్యాణ్ -టైటిల్ రోల్‌లో వీరమల్లుగా కనిపించబోతున్నాడు. బాబీ డియోల్ మొగల్ బాద్‌షా ఔరంగజేబ్‌గా విలన్ రోల్‌లో కనిపిస్తారు. నిధి అగర్వాల్ లీడ్ హీరోయిన్‌గా, అనుపమ్ ఖేర్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి లాంటి స్టార్ కాస్ట్ ఈ మూవీలో ఉన్నారు. డైరెక్షన్ క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ కాంబోలో జరిగింది. సినిమాకి ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్ ఇచ్చారు, ఇప్పటికే 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో' సాంగ్స్ రిలీజ్ అయి ట్రెండ్ అయ్యాయి.

# ఇట్స్ న్యూ బిగినింగ్.. సమంత ఆసక్తికర పోస్ట్



ఏమాయ చేసావేతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సమంత ఆ సినిమా సూపర్ హిట్ తో బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో స్టార్ హీరోయిన్ గా మారింది. ఆ దశలోనే అక్కినేని వారి వారసుడు నాగచైతన్య తో ప్రేమాయణం, పెళ్లి.. విడాకులు ఇలా అన్ని చకచకా జరిగిపోయాయి. చైతు నుండి విడాకులు తీసుకున్నాక టాలీవుడ్‌కు దూరంగా ఉంటూ వస్తోంది సమంత. అదే టైమ్ లో బాలీవుడ్ లో ఫ్యామిలీ మెన్ సిరీస్ తో సూపర్ హిట్ అందుకుంది. ఈ సిరిస్ తో ప్రశంసలతో పాటు- ఆ సిరిస్ దర్శకులలో ఒకరైన రాజ్ నిడమోరుతో ప్రేమలో పడిందనే ఆరోపణలు ఎదుర్కొంది సమంతా. రాజ్.. సమంతలు రిలేషన్ లో ఉన్నారనే టాక్ నడిచింది. ఓ వైపు సామ్ మొదటి భర్త నాగ చైతన్య మరో పెళ్లి చేసుకోవడంతో సమంత కూడా పెళ్లి పీటలు ఎక్కబోతుందని వార్తలు హల్ చల్ చేసాయి. కానీ అవన్నీ గాసిప్ లాగే మిగిలాయి. కానీ ఇప్పుడు లేటె-స్ట్ గా సమంత ' ఇది చాలా కష్టమైన ప్రయాణం. కానీ ఇక్కడి వరకూ చేరుకున్నాం. ఇట్స్ న్యూ బిగినింగ్ ' అని పోస్ట్ చేస్తూ దర్శకుడు రాజ్ నిడిమోరుతో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక సమంత నిర్మించిన శుభం మే 9న విడుదల కానుంది. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించాడు. ఈయన డైరెక్ట్ చేసిన తొలిసినిమా 'సినిమా బండి' కి రాజ్ నిడిమోరు నిర్మాతగా వ్యహరించగా రెండవ సినిమాను సమంత నిర్మించడం కొసమెరుపు. ఇంతకీ సమంత చెప్పిన ఆ న్యూ బిగినింగ్ లోగుట్టు ఏమిటో వేచి చూడాల్సిందే.

# పిల్లలను కనడం... ఓ పెద్ద టాస్క్: దీపిక




బాలీవుడ్‌లో తమదైన నటతో స్టార్స్‌గా ఎదిగారు దీపికా పదుకుణె-రణ్‌వీర్ సింగ్. సినిమా పరిశ్రమలో ఈ జంట తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పటికీ బాలీవుడ్ లో భారీ రెమ్యూనరేషన్ తీసుకునే టాప్ స్టార్లలో వీరిద్దరూ ఉంటారు. ఇక మూడుముళ్ల బంధంతో ఒక్క-టైన ఈ జంట తమ ఆరేళ్ల వైవాహిక బంధానికి ప్రతీకగా, ఈ ఏడాది సెప్టెంబర్ లో పండంటి ఆడబిడ్డని తమ జీవితంలోకి ఆహ్వానించారు. దీంతో ఈ బాలీవుడ్ లవ్లీ కపుల్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్నా అంటూనే దీపికా తిరిగి తన కెరీర్ ను మొదలు పెట్టింది. ఒప్పుకున్న సినిమాలు కంప్లీట్ చేసే పనిలో పడింది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ దీపిక రణ్ వీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. దీపిక మాట్లాడుతూ.. 'పెళ్లయిన కొత్తలో ఓ సారి పిల్లలను కనడం గురించి రణ్‌వీర్ తో మాట్లాడుతూ.. ఎప్పుడు ప్లాన్ చేద్దాం అని అడిగాను. దానికి ఆయన సమాధానం ఇస్తూ.. పిల్లలను కనడం ఇద్దరి నిర్ణయం అయినప్పటికీ.. మోయాల్సింది నువ్వు మాత్రమే. బేబీ నీ శరీరంలోనే పెరుగుతుంది. కాబట్టి నువ్వే నిర్ణయం తీసుకోవాలి. పిల్లలను కనగలను అని నీకు ఎప్పుడు అనిపిస్తే అప్పుడు ప్లాన్ చేద్దాం అన్నారు. ఆయన మాటలు నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయి' అని దీపికా చెప్పుకొచ్చింది.

# పాక్ నటుల వ్యాఖ్యలపై మండిపడ్డ సినీ వర్కర్స్





**- వారికి భారత్‌లో చోటు ఇవ్వొద్దని నిర్ణయం**

భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై పాకిస్థానీ నటీనటులు ఫవాద్ ఖాన్, మహిరా ఖాన్ చేసిన వ్యాఖ్యలను ఆల్ ఇండియా సినీ వర్కర్స్ అసోసియేషన్ ఖండించింది. వారిని తక్షణమే చిత్ర పరిశ్రమ నుంచి బహిష్కరించాలని పిలుపునిచ్చింది. కళల పేరుతో ఇలాంటివారికి గుడ్డిగా మద్దతు ఇవ్వొద్దని చిత్ర పరిశ్రమను అసోసియేషన్ కోరింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. వారి కామెంట్స్ మన దేశాన్ని అగౌరవపరచేలా ఉండడం మాత్రమే కాదు.. ఉగ్రవాదం కారణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయకులను, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులను కూడా అవమానించేలా ఉన్నాయి. మన చిత్ర పరిశ్రమలో వర్క్ చేసే పాకిస్థానీ కళాకారులు, చిత్రనిర్మాతలపై పూర్తిగా బ్యాన్ విధించాలి. భారతీయులెవరూ వీరిని అభిమానించొద్దు. కళ పేరుతో ఇలాంటి కళాకారులకు గుడ్డిగా మద్దతు ఇవ్వడం జాతీయ గౌరవాన్ని అగౌరవ పరచడమేనని చిత్ర పరిశ్రమ అర్థం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో దేశం కోసం ఐక్యంగా నిలబడదాం భారతీయ గాయనీ గాయకులు పాక్ సింగర్స్‌తో వేదికలను పంచుకోవద్దని సూచించింది. జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరింది.